


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**ఏపీకి పీఎం-శ్రీ నిధులు భారీగా పెంపు**

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

3

# చిన్న ఆసరా.. పెద్ద అండ!





- సంక్షేమంతో పాటు.. సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- స్వచ్ఛందంగా వచ్చిన వాళ్లే మార్గదర్శులు
- మార్గదర్శిగా మారిన పారిశుద్ధ్య కార్మికురాలికి సీఎం ప్రశంస
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- 2029నాటికి జీరో పావర్టీ సాకారం -అదే తొలి అడుగు
- ఆగస్టు 19 నుంచి పీ-4 అమలు
- సచివాలయంలో సమీక్షలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన


2



**ఏపీకి పెట్టుబడులు, సహకారంపై**

## రాయల్ థాయ్ కాన్సులేట్‌తో సీఎం భేటీ

2



## 8నుంచి రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలు

- ముఖ్యమంత్రికి మఠాధికారుల ఆహ్వానం

3



## చేనేతకు చేయూత

- హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం
- మగ్గాలకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- రూ.5 కోట్లతో నేతన్నల అభ్యున్నతికి త్రిఫ్ట్ నిధి
- చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి
- జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

2

## జీఎస్టీ వసూళ్లలో ఏపీ రికార్డ్

- జూలైలో రూ.3803 కోట్ల అత్యధిక వసూళ్లు
- 14 శాతం వార్షిక వృద్ధిరేటు నమోదు
- మంత్రి నారా లోకేష్ హర్షం

3

## దిగ్విజయంగా 2025 హజ్ యాత్ర

- ప్రభుత్వ సహకారానికి ధన్యవాదాలు
- సీఎం ఆర్థిక ప్రోత్సాహానికి కృతజ్ఞతలు
- ఏపీ కమిటీ చైర్మన్ హసన్ భాషా

3



## సీఎం స్ఫూర్తితో.. మార్గదర్శులుగా ప్రజాప్రతినిధులు

- బంగారు కుటుంబాల దత్తతకు ముందుకొచ్చిన జీవీ ఆంజనేయులు, బొలిశెట్టి
- అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

3

## మూడేళ్లలో అమరావతి పూర్తి

- ఎన్ని కుట్రలు చేసినా ఛేదిస్తాం
- పనులు వేగంగా జరుగుతున్నాయి
- వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు సిద్ధం
- కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్‌కు పూర్తి
- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- నిర్మాణ పనుల పరిశీలన

4

**గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి..**

## కేంద్రబిందువుగా మారనున్న ఏపీ

- నేడు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి నారా లోకేష్
- భాగస్వామ్యం కానున్న 250కు పైగా పరిశ్రమల ప్రతినిధులు

3




## తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే లిక్కర్ స్కాం

- నాడు వివేకా హత్యకేసు మాదిరే నేడు సాక్షిలో తప్పుడు కథనాలు
- మద్యం కేసు నిందితుడు వెంకటేష్ నాయుడు తొలుత చెవిరెడ్డి సన్నిహితుడని రాతలు
- నేడు వీడియోలు, డబ్బుల కట్టలు బయటపడటంతో సంబంధం లేదంటూ అడ్డగోలు కథనాలు
- ఏ సంబంధం లేకుంటే ఒంగోలులో చెవిరెడ్డికి డమ్మీగా ఎందుకు నామినేషన్ వేశాడు
- కొలంబో తీసుకెళ్లేందుకు ఎందుకు ప్రయత్నించారు
- సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు రావడంతో ఏవో ఫొటోలతో డైవర్ట్ చేయాలనే కుయుక్తులు
- చేసిన పాపం నుండి ప్రధాన సూత్రధారి సహా ఎవరూ తప్పించుకోలేరు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్

5

చైతన్యరథం

# చిన్న ఆసరా... పెద్ద అండ!



- సంక్షేమంతోపాటు.. సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- స్వచ్ఛంధంగా వచ్చిన వాళ్లే మార్గదర్శులు
- మార్గదర్శిగా మారిన పారిశుద్ధ్య కార్మికురాలికి సీఎం ప్రశంస
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- 2029నాటికి జీరో పావర్టీ సాకారం -అదే తొలి అడుగు
- ఆగస్టు 19 నుంచి పీ-4 అమలు
- సచివాలయంలో సమీక్షలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

అమరావతి (చైతన్య రథం): పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ పీ-4 లక్ష్యం 2029నాటికి సాకారమవుతుందని, అదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మంగళవారం సచివాలయంలో పీ-4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 19నుంచి పీ-4 అమలు చేయాలని సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ-4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ-4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా కూడా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సుంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతోపాటు.. సాయం చేసేవారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్‌గేట్స్, వేదాంతలాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికిమించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే

"బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సున్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి. పీ-4 వేదిక ఉందని చెప్పండి.

ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందినవారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వమిచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ-4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి" అని సీఎం చంద్రబాబు సూచించారు.


## ఉద్యమస్ఫూర్తిగా పీ-4

"ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయ్యింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం ఉద్యోగావకాశాలు కల్పిచాలని, 22 శాతం వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలని కోరారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతోపాటు గ్రామాలు, మండలాలవారీగా దత్తత తీసుకునేందుకు ముందుకొస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ-4లో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓమారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షలమందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

---

### ఏపీకి పెట్టుబడులు, సహకారంపై

## రాయల్ థాయ్ కాన్సులేట్‌తో సీఎం భేటీ



అమరావతి (చైతన్య రథం): అమరావతిలో మంగళవారం రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ రాచా అరిబార్గ్‌తో సమావేశమై ఏపీకి పెట్టుబడుల అంశంపై చర్చించినట్టు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ రాచా అరిబార్గ్ నేతృత్వంలోని చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాను. ఆంధ్రప్రదేశ్‌కు మరింత సహకారం, పెట్టుబడుల అవకాశాల కోసం సంభావ్య మార్గాలపై చర్చించాము" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



---


# చేనేతకు చేయూత

- హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం
- మగ్గాలకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- రూ.5 కోట్లతో నేతన్నల అభ్యున్నతికి త్రిఫ్ట్ నిధి
- చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి
- జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

అమరావతి (చైతన్య రథం): చేనేత రంగానికి ఊతమిచ్చేలా... నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. చేనేత కార్మికులను ఏవిధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీనిమీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరముందని సీఎం అన్నారు. ఈమేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200యూనిట్లు.. అలాగే పవర్‌లూమ్స్‌కు 500యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈమేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాల పై జీఎస్టీ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాల పై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీనివల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి. వన్ డిస్ట్రిక్.. వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.



## 8నుంచి రాఘవేంద్రస్వామి
# సప్తరాత్రోత్సవాలు
### -ముఖ్యమంత్రికి మఠాధికారుల ఆహ్వానం



అమరావతి (చైతన్య రథం): కర్నూలు జిల్లా మంత్రాలయంలో 8నుంచి 14 వరకు రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరుకావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మఠాధికారులు ఆహ్వానపత్రాన్ని అందచేశారు. మంగళవారం తెల్లవారుజామున సీఎం నివాసంలో రాఘవేంద్ర స్వామి మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, సూపరింటెండెంట్ అనంతపురాణిక్ చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి.. ఆహ్వాన పత్రం అందచేశారు. రాఘవేంద్రస్వామి జ్ఞాపక, ఫలమంత్ర అక్షింతలు ముఖ్యమంత్రికి అందించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తదితరులకూ జ్ఞాపిక ఇచ్చి రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలకు హాజరుకావాలంటూ ఆహ్వానపత్రాలు అందించారు.

## ఏపీకి పీఎం-శ్రీ నిధులు భారీగా పెంపు
### - కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు పీఎం-శ్రీ నిధులను గణనీయంగా పెంచినందుకు కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం అందిస్తున్న ఈ మద్దతు ఏపీ విద్యార్థులను శక్తివంతం చేయడమే కాకుండా రాష్ట్రంలో విద్యా మౌలిక సదుపాయాలను కూడా సమూలంగా మారుస్తుందన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు అత్యున్నత నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని కేంద్రానికి హామీ ఇస్తున్నానన్నారు. దేశంలోని పిల్లలందరికీ ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించేందుకు ఉమ్మడిగా కృషిచేద్దామని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

## జీఎస్టీ వసూళ్లలో ఏపీ రికార్డ్

- జూలైలో రూ.3803 కోట్ల అత్యధిక వసూళ్లు
- 14 శాతం వార్షిక వృద్ధిరేటు నమోదు
- మంత్రి నారా లోకేష్ హర్షం

అమరావతి (చైతన్యరథం): ఆర్థిక పునరుజ్జీవం దిశగా ఆంధ్రప్రదేశ్ అత్యంత బలమైన పనితీరు కనబరుస్తోందని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ ఏడాది జూలైలో రాష్ట్రం రూ.3,803 కోట్ల మేర జీఎస్టీ వసూళ్లను సాధించిందన్నారు. 2017లో జీఎస్టీ వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుండి ఇదే అత్యధికం అన్నారు. ఈ క్రమంలో 14 శాతం వార్షిక వృద్ధి రేటు నమోదు చేయటం విశేషమన్నారు. ఇది దక్షిణ భారత రాష్ట్రాలలో అత్యధిక జీఎస్టీ వృద్ధి రేటు కాగా, దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఏపీ 3వ స్థానంలో నిలిచిందన్నారు. ఏపీ ఈజ్ బ్యాక్. ఆర్థిక పురోగమనం మొదలయిందని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

| | | | |
|---|---|---|---|
| Manipur | 68 | 43 | -36% |
| Mizoram | 39 | 31 | -21% |
| Tripura | 72 | 101 | 41% |
| Meghalaya | 142 | 178 | 26% |
| Assam | 1,370 | 1,470 | 7% |
| West Bengal | 5,257 | 5,895 | 12% |
| Jharkhand | 3,135 | 3,040 | -3% |
| Odisha | 4,925 | 4,991 | 1% |
| Chhattisgarh | 3,319 | 3,180 | -4% |
| Madhya Pradesh | 3,683 | 4,329 | 18% |
| Gujarat | 11,015 | 11,358 | 3% |
| Dadra and Nagar Haveli and Daman & Diu | 339 | 395 | 17% |
| Maharashtra | 28,970 | 30,590 | 6% |
| Karnataka | 13,025 | 13,967 | 7% |
| Goa | 593 | 586 | -1% |
| Lakshadweep | 1 | 1 | -52% |
| Kerala | 2,493 | 2,721 | 9% |
| Tamil Nadu | 10,490 | 11,296 | 8% |
| Puducherry | 225 | 245 | 9% |
| Andaman and Nicobar Islands | 39 | 52 | 31% |
| Telangana | 4,940 | 5,417 | 10% |
| Andhra Pradesh | 3,346 | 3,803 | 14% |
| Ladakh | 38 | 42 | 11% |
| Other Territory | 220 | 212 | -4% |
| Center Jurisdiction | 238 | 311 | 31% |
| Grand Total | 1,34,036 | 1,43,023 | 7% |

# దిగ్విజయంగా 2025 హజ్ యాత్ర


- ప్రభుత్వ సహకారానికి ధన్యవాదాలు
- సీఎం ఆర్థిక ప్రోత్సాహానికి కృతజ్ఞతలు
- ఏపీ కమిటీ చైర్మన్ హసన్ భాషా



అమరావతి (చైతన్య రథం): 2026 హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్టు ఏపీ హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా పేర్కొన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని రాష్ట్ర హజ్ కమిటీ కలిసి వినతిపత్రాన్ని అందించింది. సీఎం ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం విడుదల చేయాల్సిందిగా వినతిపత్రంలో కోరారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన 72మంది యాత్రికులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీనివల్ల భవిష్యత్తులో మరింతమంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్‌ను ఎంచుకునేలా ప్రోత్సాహం ఉంటుందన్నారు. సీఎం సహకారంతో 2025హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఇందుకు రాష్ట్ర ముస్లిం సమాజం సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. రాష్ట్రం నుండి వెళ్లిన 1,618 హజ్ యాత్రికులు ఆధ్యాత్మికంగా, సంతృప్తికరంగా యాత్రను ముగించారన్నారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన 5నుండి 6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ద్వారా కేటాయించాలని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా ఆ వినతిపత్రంలో ముఖ్యమంత్రిని కోరారు.

## సీఎం స్ఫూర్తితో..
# మార్గదర్శులుగా ప్రజాప్రతినిధులు

- బంగారు కుటుంబాల దత్తతకు ముందుకొచ్చిన జీవీ ఆంజనేయులు, బొలిశెట్టి
- అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ఇద్దరు ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వినుకొండలోని ఎస్టీ వర్గాలకు చెందిన 100 కుటుంబాలను దత్తత తీసుకుంటానని సీఎంకు స్పష్టం చేశారు. తాను నిర్వహిస్తోన్న శివశక్తి ఫౌండేషన్ తరపున వారి అభ్యున్నతికి కృషి చేస్తానని చీఫ్ విప్ చెప్పారు. అలాగే తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సైతం తన నియోజకవర్గంలో వంద పేద కుటుంబాలను దత్తత తీసుకుంటామని సీఎంకు వివరించారు. పీ-4పై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న వీరిద్దరూ ఈ ప్రకటన చేశారు. పీ-4 కార్యక్రమం స్ఫూర్తితో పాఠశాలలు, ట్రిబుల్ ఐటీవంటి వాటిలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించేలా కార్యక్రమాలు చేపడుతోన్నట్టు మంత్రి కొలుసు పార్థసారథి సీఎంకు చెప్పారు. బడుగు వర్గాల్లోని పేదలకు, ప్రతిభ కనబరిచే వారికి ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి తెలిపారు. పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ముందుకొచ్చిన వీరికి సీఎం అభినందనలు తెలిపారు. మరింత ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి..
# కేంద్రబిందువుగా మారనున్న ఏపీ

- నేడు నోవాటెల్ హోటల్లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి నారా లోకేష్
- భాగస్వామ్యం కానున్న 250కు పైగా పరిశ్రమల ప్రతినిధులు



అమరావతి (చైతన్యరథం): గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు బుధవారం విజయవాడ నోవాటెల్ హోటల్‌లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్‌ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడంతో పాటు.. సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్‌గా ఏపీ.. అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు. భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా.. ఈ గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా గ్లోబల్ క్లీన్‌ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదగనుంది.

### వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ

పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్,ఆపరేషన్స్,నిర్వహణవరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. దీనిని కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమంగా మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించారు. 2030కి 160 గిగావాట్ల సోలార్, విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు.

ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్‌టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు.. పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్ మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్ ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

చైతన్యరథం

# మూడేళ్లలో అమరావతి పూర్తి

- **ఎన్ని కుట్రలు చేసినా ఛేదిస్తాం**
- **పనులు వేగంగా జరుగుతున్నాయి**
- **వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు సిద్ధం**
- **కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్‌కు పూర్తి**
- **మంత్రి నారాయణ స్పష్టీకరణ**
- **నిర్మాణ పనుల పరిశీలన**



అమరావతి (చైతన్యరథం): ఎవరెన్ని కుట్రలు చేసినా రాజధాని అమరావతిని మూడేళ్లలో కచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సవాల్ చేశారు. రాజధాని నిర్మాణ పనులను మంగళవారం మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాఖమూరు రిజర్వాయర్, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్‌తో పాటు అనంతవరం పార్కును పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం. గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది. అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు. రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నాం. వప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు, ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తాం. ఇదే సమయంలో రోడ్లు, డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తికావచ్చాయి. అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈ నెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని మంత్రి నారాయణ తెలిపారు.

### వచ్చే ఏడాది చివరకు కాలువలు, రిజర్వాయర్ల పనులు

ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు. రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ, పాలవాగు 16.5 కిమీ, గ్రావిటీ కెనాల్‌ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు.

వీటితో పాటు శాఖమూరు రిజర్వాయర్‌ను 0.03 టీఎంసీల కెపాసిటీతో 50 ఎకరాల్లో, కృష్ణాయపాలెం రిజర్వాయర్‌ను 0.1 టీఎంసీతో 190 ఎకరాల్లో, అలాగే నీరుకొండ రిజర్వాయర్ ను 0.4 టీఎంసీల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు. వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు. 2027 అక్టోబర్‌లోగా ఆయా పనులు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.

### రాజధానిపై కొనసాగుతున్న కుట్రలు

రాజధానిపై కుట్రలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. అమరావతిలో పనులు జరగడం లేదని కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని, అమరావతిపై ఎన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో కచ్చితంగా పూర్తిచేసి తీరుతామని అన్నారు. బ్లూ-గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ట్రంక్ రోడ్లు పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.. ౖతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని....తాజాగా ఆయా లేఅవుట్‌లలో మౌలికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు.

### 900 మంది రైతులకు కౌలు నిధులు పెండింగ్‌లో

రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా...రకరకాల కారణాలతో సోమవారం వరకూ 7 వేల మందికి జమ కాలేదన్నారు. తాజాగా పెండింగ్‌లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయి. అయితే బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం, కొంతమంది మరణించడం, మరి కొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి నిధులు జమ కాలేదన్నారు. అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

### సీఎం చంద్రబాబుపై సింగపూర్ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం

గత ప్రభుత్వం సింగపూర్‌కు మన సీఐడీ అధికారులను పంపించి వారిపై విచారణ చేయించింది. దాంతో సింగపూర్ ప్రభుత్వం ఎంతో బాధపడింది. గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ - ఏపీ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తిరిగి ఆ సంబంధాలు పునరుద్ధరిరించేందుకే సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్లారు.

సింగపూర్ ప్రెసిడెంట్, సీనియర్ మంత్రులను సీఎం చంద్రబాబు కలిసారు. అన్ని విధాల సహకరిస్తామని వారు చెప్పారు. పరిశ్రమల పెద్దలను కలిసారు. సీఆర్డీఏకు సపోర్ట్ చేస్తామని సింగపూర్ నేషనల్ పార్క్స్ అథారిటీ తెలిపింది. పది రోజుల్లో అథారిటీ సభ్యులు అమరావతికి రానున్నారు. సీఎం చంద్రబాబుపై సింగపూర్ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం ఉందని. కచ్చితంగా సింగపూర్ సపోర్ట్ ఏపీకి ఉంటుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# మరో 11 మంది వైద్యులు, నర్సులపై విచారణ

- **పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు**
- **మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు**
- **2020లో గుడివాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వాకాలపై ఏసీబీ నివేదిక**
- **తీవ్రంగా పరిగణించి విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



అమరావతి (చైతన్యరథం): బాధ్యతా రాహిత్యం, అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై మరో 11 మంది వైద్యులు, నర్సులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టేందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. 2020లో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సుల నిర్వాకాలపై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ ) ఇచ్చిన నివేదికను పరిశీలించిన మంత్రి ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు.

గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు 2020 ఫిబ్రవరిలో రెండు రోజుల పాటు ఏసీబీ తనిఖీలు నిర్వహించి నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆరుగురు వైద్యులు, పరిపాలనాధికారి (ఏఓ), ఇద్దరు నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

### ఇవీ ఆరోపణలు

ఏసీబీ తనిఖీ చేసిన రెండు రోజుల్లో ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, అంతర్గత ఆడిట్ రిపోర్టులపై తీసుకున్న చర్యలు, రోగులకు భోజన సరఫరా, నాణ్యత, మందుల సరఫరా, స్టాకు వివరాలు, నియమాల ప్రకారం వైద్య సిబ్బంది పాటించాల్సిన డ్రెస్ కోడ్, పరిశుభ్రతలకు సంబందించి లోతైన పరిశీలన చేసి, వైద్య సిబ్బందిని ప్రశ్నించిన మీదట రూపొందించిన నివేదికలో పలు లోపాలను వెల్లడించింది.

వివిధ స్థాయిల్లో పర్యవేక్షణా లోపాన్ని ప్రధానంగా వివరించిన ఏసీబీ తత్ఫలితంగా ఎదురైన అవకతవకలను వెల్లడించింది. ప్రభుత్వాసుపత్రుల్లో పకడ్బందీ పర్యవేక్షణ విషయంపై దృష్టి సారిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ 2020లో ఏసీబీ నివేదిక ద్వారా గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో వెల్లడైన ఈ లోపాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబందించి 2014 -18 కాలంలో వచ్చిన అంతర్గత ఆడిట్ నివేదికలపై తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా మంత్రి స్పందించారు. వ్యవస్థ నిర్వహణ మెరుగు పడేందుకు దోహద పడే ఆడిట్ రిపోర్టుల పట్ల ఉదాసీనతను సహించలేమని మంత్రి స్పష్టం చేశారు.

రోగ నిర్ధారణ పరీక్షల కోసం వాడే పలురకాల కిట్లు, గ్లౌజులు.. వంటగది, పంపు షెడ్డు, ప్లంబర్ రూమ్ ఇతరచోట్ల చెల్లా చెదురుగా పడి ఉండటాన్ని పర్యవేక్షణా రాహిత్యానికి నిదర్శనంగా ఏసీబీ చూపింది.

వినియోగానికి వీలుకాని వాహనాన్ని దీర్ఘకాలం పాటు వదిలించుకోకుండా డ్రైవర్‌ను వేరే పనులకు వాడుకొని లక్షల మేరకు జీతం చెల్లించడాన్ని ఏసీబీ తప్పుపట్టింది. పర్యవేక్షణారాహిత్యం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత లోపించిందని వెల్లడించింది.

రోగులకు భోజనం అందించే విషయంలో ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో పలు అక్రమాలు చోటుచేసుకున్నాయని, భోజన నాణ్యత నాసిరకంగా ఉందని, రోగుల వివరాల్లో తప్పులున్నాయని కూడా వెల్లడించింది. రోగులకు మందుల సరఫరా, స్టాక్ రిజిస్టర్లో వ్యత్యాసాలు, రోగుల మంచాలపై దుప్పట్లు ఏ రోజుకారోజు మార్చకపోవటానికి సంబందించి నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మాసిస్టులను ఏసీబీ బాధ్యులుగా చేసింది.


### నాటి పరిస్థితికి మరో తార్కాణం

అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో 2020 లోనే ఏసీబీ జరిపిన మరో తనిఖీ దరిమిలా ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గత నెల 27న 22 మంది వైద్యులు, ఇతర సిబ్బందిపై విచారణకు ఆదేశించారు. రెండువారాలలోపే అదే రీతిలో మరో నివేదిక వెల్లడవటం గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యానికి, అక్రమాలకు అద్దం పట్టిందని మంత్రి వ్యాఖ్యానించారు.

మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ప్రభుత్వాసుపత్రుల్లో పర్యవేక్షణ పటిష్టం చేయడంపై దృష్టిపెట్టిన సత్యకుమార్ యాదవ్ ఈ దిశగా పలు సమీక్షలు చేపట్టారు.

# తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే లిక్కర్ స్కాం

- నాడు వివేకా హత్యకేసు మాదిరే నేడు సాక్షిలో తప్పుడు కథనాలు
- మద్యం కేసు నిందితుడు వెంకటేష్ నాయుడు తొలుత చెవిరెడ్డి సన్నిహితుడని రాతలు
- నేడు వీడియోలు, డబ్బుల కట్టలు బయటపడటంతో సంబంధం లేదంటూ అడ్డగోలు కథనాలు
- ఏ సంబంధం లేకుంటే ఒంగోలులో చెవిరెడ్డికి డమ్మీగా ఎందుకు నామినేషన్ వేశాడు
- కొలంబో తీసుకెళ్లేందుకు ఎందుకు ప్రయత్నించారు
- సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు రావడంతో ఏవో ఫొటోలతో డైవర్ట్ చేయాలనే కుయుక్తులు
- చేసిన పాపం నుండి ప్రధాన సూత్రధారి సహా ఎవరూ తప్పించుకోలేరు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్



అమరావతి (చైతన్యరథం): లిక్కర్ స్కాం అంతా తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే జరిగిందని.. ఈ స్కాంలో విస్తుపోయే నిజాలతో పాటు గుట్టలు గుట్టలుగా నగదు కట్టలు, వీడియోలు బయటకు రావడంతో వైసీపీ నీచ పత్రికలో, ఛానల్‌లో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. గతంలో వివేకా హత్యను డైవర్ట్ చేసినట్లే.. ఈ లిక్కర్ స్కాంలో నిందితుడు వెంకటేష్ నాయుడిని కూడా టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నాలజీ ద్వారా వాస్తవాలు బయటపడుతున్నా వైసీపీ నేతలు బుకాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పట్టాభి మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్యను ఎలా డైవర్ట్ చేశారో.. నేడు లిక్కర్ స్కాంను కూడా డైవర్ట్ చేసేలా వైసీపీ నీలి మీడియాలో అసత్యాలు ఎలా వండి వారుస్తున్నారో వీడియో ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

### టెక్నాలజీతో వాస్తవాలు బట్టబయలు

లిక్కర్ స్కాంలో విస్తుపోయే వాస్తవాలు బయట పడుతున్నాయి. డెన్‌ల్లో గుట్టలుగుట్టలుగా నోట్ల కట్టలు బయట పడుతున్నాయి. నోట్ల కట్టలను లెక్కిస్తున్న దృశ్యాలు ప్రజల ముందుకు వచ్చాయి. జగన్ రెడ్డికి సన్నిహితులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి లాంటి తాడేపల్లి ప్యాలెస్‌తో సంబంధాలు ఉన్న అనేకమందికి ప్రమేయం గురించి ఆధారాలు బయటపడుతున్నాయి. ఈ కుంభకోణంలో నిందితుడు వెంకటేష్ నాయుడు ఎవరు అంటే.. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆత్మలాంటి వాడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సంబంధించిన అనేక ఆర్థికపరమైన అంశాలు చూసే వ్యక్తి. ఈ వాస్తవం అనేక కోణాల్లో ధ్రువపడుతోంది. అయితే సాక్షి పత్రికలో మాత్రం.. వెంకటేష్ నాయుడుతో తమకు సంబంధం లేదని.. అతను టీడీపీకి చెందిన వాడంటూ ఏవో ఫొటోలు బయట పెడుతున్నారు. సాధారణంగా టీడీపీ ఆఫీసులో, ఇంటి దగ్గర ప్రజాదర్బార్‌లు పెడతారు. కొన్ని వందల మంది వచ్చి చంద్రబాబు, లోకేష్‌తో ఫొటోలు దిగుతారు.. ఒక ఫొటో దిగినంత మాత్రాన వాళ్ల మనిషి అని చెప్పడానికి ఆస్కారం ఉండదు. జగన్‌కు, చెవిరెడ్డికి వెంకటేష్ నాయుడు అత్యంత సన్నిహితుడు అని చెప్పడానికి మా వద్ద టెక్నికల్ ఎవిడెన్స్ ఉంది.

వ్యక్తులు ఏ రోజు, ఎక్కడ ఉన్నారో వాళ్ల మొబైల్ డేటాను బట్టి తెలుసుకోవచ్చు. ఆ టెక్నాలజీని ఉపయోగించి 06.06.2023న వెంకటేష్ నాయుడు.. విజయసాయిరెడ్డి, బాలాజీ గోవిందప్పు, బోనేటి చాణిక్యలతో హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలో ఉన్నాడని తెలుస్తోంది. వెంకటేష్ నాయుడు మీవాడు కానప్పుడు మీ నేతలతో ఎందుకు మీటింగ్ పెట్టాడు. 18.06.2023న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అపోలో ఆసుపత్రి వద్ద కలిశాడు. మీకు ఏమి సంబంధం లేకుండా ఎందుకు కలిశాడు. 27.06.2023న వెంకటేష్ నాయుడు, సైమన్‌లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ వద్ద కలిశారు. ఎప్పుడెప్పుడు ఎవరెవరిని కలిశారు అనేది ఇంత స్పష్టంగా టెక్నాలజీ ఆధారంగా కనిపిస్తున్నా... బుకాయిస్తున్నారు. 06.08.2023న పిల్లకూరు కృష్ణమోహన్ రెడ్డిని మెహదీపట్నంలో కలిశాడు. 09.08.2023 తూకేకుల ఈశ్వర్ కిరణ్‌కుమార్ రెడ్డిని జూబ్లీ హిల్స్ పెద్దమ్మ గుడి వద్ద కలిశాడు. 13.08.2023 లో సజ్జల శ్రీధర్ రెడ్డిని మెహదీపట్నంలో కలిశాడు. ఇంతమంది వైసీపీ నేతలతో కలిసినట్టు రుజువవుతున్నా తమ వాడు కాదని చెబుతున్నారు. ఒక్క వైసీపీ నాయకుడైనా చేతిలో ఛార్జ్‌షీట్ కాపీ పెట్టుకొని మీడియా ముందుకు వచ్చారా? ఛార్జ్‌షీట్ లో రాసింది నిజం కాదు.. అబద్ధమని ప్రూవ్ చేశారా? ఛార్జ్ షీట్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చి రెండు వారాలు దాటింది.. లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితులుగా ఉన్న ప్రతి ఒక్కరినీ వెంకటేష్ నాయుడు అనే వ్యక్తి రకరకాల సందర్భాల్లో అనేక ప్రాంతాల్లో కలిసిన అంశాన్ని సిట్ ఆధారాలతో సహా రుజువు చేశాక కూడా ఎందుకు బుకాయిస్తున్నారు. చేతిలో అవినీతి రోత పత్రిక ఉందని ఏది పడితే అది రాస్తున్నారని పట్టాభి దుయ్యబట్టారు.

### అదే కుట్ర.. అదే కుతంత్రం

వివేకానందరెడ్డి హత్య నుండి నేడు మద్యం స్కాం వరకు రోజుకొక రకంగా ప్లేట్ ఫిరాయిస్తున్నారు.. వారి అబద్ధాలు, విషపు రాతలకు అడ్డు, అదుపులేదు. వివేకా హత్య జరిగాక మొదట వాళ్ల రోత ఛానల్లో వివేక తీవ్ర అనారోగ్యంతో గుండెపోటుతో మరణించారని చెప్పారు. అలాగే నేడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్నేహితుడైన వెంకటేశ్ నాయుడు అంటూ తొలుత ప్రచారం చేశారు. సాక్షి పత్రికలో కూడా అలాగే రాశారు. అతడికి సంబంధించి వీడియో ఆధారాలు బయట పడటంతో మళ్లీ దాన్ని రకరకాలుగా డైవర్ట్ చేస్తున్నారు. వివేక హత్య నాడు జగన్ ఆయన భార్య అక్కడికి వచ్చి అద్భుతమైన నటనకు తెరలేపారు. జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని నాడు పిటిషన్ వేశాడు. నాడు వివేకా హత్య కేసులో గుండె పోటు నిజం కాదని, అది హత్య అని తేలాక చంద్రబాబు మీద ఆరోపణలు చేశారు. వివేకా హత్యలో చివరకు వివేకా కూతురు, అల్లుడిపైనా ఆరోపణలు చేశారు. చివరికి వివేకా హత్య వెనుక ఎవరు ఉన్నారనేది జగన్ చెల్లెళ్లు షర్మిల, సునీత స్వయంగా చెప్పారు. వివేకా హత్య కేసులో ఎలా మోసం చేశారో అలానే నేడు వెంకటేష్ నాయుడు తమ వాడు కాదని మోసం చేయాలని చూస్తున్నారు. వెంకటేష్ నాయుడు వ్యవహారంలో కూడా తమ వాడు కాదని వైసీపీ నీచ పత్రిక, టీవీలు అదే విధంగా డ్రామాకు తెరలేపాయి. వాళ్ల సొంత పత్రికలోనే జనం వద్ద ఇంకా రెండు వేల నోట్లు ఉన్నాయని, వాటిని ఆర్బీఐ ఇష్యూ కేంద్రాల వద్ద మార్చుకోవచ్చు అని రాశారు. మరోపక్క చెల్లని 2 వేల రూపాయల నోట్లతో ఏం చేసుకుంటారని రాస్తున్నారు. ఇదే వెంకటేష్ నాయుడితో గత ఎన్నికల్లో ఒంగోలులో చెవిరెడ్డికి డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ వేయించారు. వీళ్లకు సంబంధం లేకుండా ఎందుకు నామినేషన్ వేస్తాడు? ఇప్పుడు వీడియోలు బయటకు వస్తే వెంకటేష్ నాయుడు వైసీపీ మనిషే కాదు, ఇదంతా చంద్రబాబు డబ్బే, ఆయన కుట్రే అనేలా నాటకాలకు తెరలేపారు. వివేకా హత్య కేసులో ప్రధాన నిందితుడిని వెనకేసుకు వస్తూ... చిన్న పిల్లోడు అంటూ నాడు జగన్ మాట్లాడాడు. ఇప్పుడు ఒక వైపు వెంకటేష్ నాయుడు రియలేస్టేట్ వ్యాపారి, రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద డబ్బులు ఉండవా అంటూనే.. మరోవైపు వైసీపీ నీచ మీడియాలో పక్కదారి పట్టించేలా ప్రచారం చేస్తున్నారు. అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి నాడు సీబీఐ అధికారులు వెళ్లినప్పుడు.. వారిని అడ్డుకునేందుకు కొంత మంది గూండాలను ఆసుపత్రిలో పెట్టి ఒక నిందితుడిని ఏ విధంగా రక్షించారో మనం చూశాం. నేడు కూడా అచ్చం అలాగే.. చెవిరెడ్డి తనను తాను రక్షించుకోవడంతో పాటు వెంకటేష్ నాయుడిని కూడా కాపాడేందుకు కొలంబో తరలించాలని చూశారు? ఏ సంబంధం లేకుండా వెంకటేష్ నాయుడిని కొలంబో తీసుకెళ్లాలని చెవిరెడ్డి ఎందుకు ప్రయత్నిస్తాడు. చెవిరెడ్డి తనతో పాటు తీసుకెళ్లి వెంకటేష్ నాయుడిని జగన్‌కు అనేక సార్లు పరిచయం చేశాడు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే వెంకటేష్ నాయుడిని టీడీపీ వాడిగా చూపించేందుకు సాక్షి పత్రిక శతవిధాలుగా ప్రయత్నిస్తోంది. ఇదంతా చూస్తుంటే.. కుట్రలు, కుతంత్రాలకు అడ్డాగా సాక్షి మారిందనే విషయం నిర్వంద్వంగా రుజువవుతోందని పట్టాభి స్పష్టం చేశారు.

### సునీతమ్మకు అండగా ఉంటాం

సొంత అన్న చేతిలో తండ్రిని కోల్పోయి న్యాయం కోసం పోరాడుతూ.. ఏళ్లుగా క్షోభిస్తున్న సునీతమ్మకు మేము అండగా నిలబడతాం. తప్పకుండా వివేకా హత్య కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. న్యాయం గెలుస్తుందని పట్టాభి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



- మంత్రి కందుల దుర్గేష్
- 43 మందికి రూ.30,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ లెటర్ అందజేత

నిడదవోలు (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా 43 మంది బాధిత లబ్ధిదారులకు వైద్య సేవలు నిమిత్తం రూ.30,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ఎల్‌వోసీ లెటర్ అందజేశారు. అందులో 42 మంది లబ్ధిదారులకు రూ. 23,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.7 లక్షల విలువైన ఎల్‌వోసీ సిఫారసు లెటర్‌ను అందించారు. ఇప్పటివరకు 12 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో 235 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్ వోసీల ద్వారా రూ.2,14,74,593 ల లబ్ధి చేకూర్చామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం గురించి కూటమి ప్రభుత్వం ఎంత తపన పడుతుందో ఈ అంకెలు నిదర్శనమన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ సంజీవని లాంటిదని, పేదలకు సీఎంఆర్ఎఫ్ తో భరోసా కలుగుతుందని, నిరుపేదల ప్రాణాలు కాపాడుతోందని వెల్లడించారు.

రాష్ట్రంలో పేద ప్రజలకు విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు దరఖాస్తు అందిస్తే తాము సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తులు చేరవేస్తామని తద్వారా ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ ప్రజలకు సూచించారు. ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పంపిణీ కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అండగా ఉంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

కాగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక



**- సొసైటీలు, మార్క్ ఫెడ్‌లకు అందించటంలో ఆలస్యం తగదు**
**- వ్యవసాయ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం**
**- వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపాటు**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత ఏర్పడే అవకాశం ఉంటే ముందుగానే తెలుసుకుని ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సహకారసంస్థలను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలపై కారణాల గురించి మంత్రి వాకబు చేశారు.

### ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ

శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్‌ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టులో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని, అందుకు గాను 18000 మెట్రిక్ టన్నుల ఎరువులు (9000 సొసైటీలు, 9000 ప్రైవేట్ కంపెనీలకు) అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నీల్ దినకర్ వివరించారు. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులు కొనటానికి విముఖత చూపిస్తున్నారని, గ్రామంలో ఉన్న రైతు సేవాకేంద్రాలకు ఎరువులు అందించాలని కోరుతున్నారని తెలిపారు. గతంలో ఎరువుల అవసరం తక్కువగా ఉన్న ఆర్ ఎస్ కే లకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. ప్రభుత్వ కోటా 50 శాతం ఎరువులు మన్యం, విజయనగరం జిల్లాల సొసైటీలు, ఆర్ ఎస్ కేలకు వెళ్తున్నాయని, శ్రీకాకుళం జిల్లాలో ప్రైవేట్ డీలర్‌లకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద వీఆర్ఓల పర్యవేక్షణలో అమ్మిస్తున్నామని తెలిపారు.

నంద్యాల, అవనిగడ్డకు సంబంధించి వచ్చిన వార్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలను కొండంతలుగా ప్రచారం చేసి కొంత మంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వకూడదు కలెక్టర్లకు మంత్రి సూచించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి రావల్సిన బకాయి ఎరువులను వెంటనే పంపాలని కేంద్రాన్ని కోరినట్లు వ్యవసాయ శాఖ సంచాలకులు డిల్లీ రావు వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి త్వరితగతిన యూరియాను రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపుతామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల కొరత అంటూ కొన్ని పత్రికలు, వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మొద్దని మంత్రి సూచించారు. 2025 ఖరీఫ్ సీజన్ కు రాష్ట్రంలో 16.76 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులను (యూరియా– 6.22 లక్ష టన్నులు, బీ డి.ఏ.పి – 2.60 లక్ష టన్నులు, బీ ఎం.ఓ.పి – 0.70 లక్ష టన్నులు, బీ యస్ యస్ పి – 0.94 లక్ష టన్నులు, కాంప్లెక్స్ లు – 6.30 లక్ష టన్నులు) పంపిణీకి కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 7.14 లక్ష మెట్రిక్ టన్నుల ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు రాష్ట్రంలో 8.11 లక్ష మెట్రిక్ టన్నుల అవసరం (జూలై నెలవరకు) కాగా, 8.80 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా అయ్యాయని తెలిపారు. ఖరీఫ్ పంట కాలానికి 15.94 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు.

### అందుబాటులో ఎరువులు

ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మొత్తం 8.91 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయాలు జరిగాయని తెలిపారు. ఆగస్ట్ 5వ తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తం 7.03 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు కో ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్/హొల్ సేల్, కంపెనీ గోదాములలో రైతాంగానికి అందుబాటులో ఉన్నాయని వివరించారు. మార్క్ ఫెడ్, కో ఆపరేటివ్ సొసైటీలలో 1.41 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచి, మిగిలిన ఖరీఫ్ సీజన్ కు అంతరాయం లేకుండా సరఫరా చేయటానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పై ఎరువుల నిల్వలతో పాటుగా ఆగస్ట్ నెలకు గాను రాష్ట్రానికి 4.58 లక్ష మెట్రిక్ టన్నులు ఎరువులు కేంద్ర ప్రభుత్వం కేటాయించచిందని, వీటి సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నదన్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్లపై చర్యలు

రాష్ట్రంలో ఇప్పటివరకు యూరియా సరఫరాలో జాప్యం రాకుండా కో ఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవ కేంద్రాలు మరియు ప్రైవేట్ దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు యూరియాను ఉత్పత్తి చేస్తున్నాయని, అలాగే విదేశాలనుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన పంట కాలంలో కూడా యూరియా సరఫరాలలో ఎటువంటి ఇబ్బంది రాదని మంత్రి తెలియజేశారు. రాష్ట్రానికి ఆగష్టు నెలలో 1.65 లక్ష మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 16000 మెట్రిక్ టన్నులు జిల్లాలకు సరఫరా అయిందని, వారం రోజులలో మరో 27000 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరాకు తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. నూతనంగా రూపొందించబడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా, నానో డి ఏ పి ఎరువులను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇవి సాంప్రదాయ ఎరువులకు అనుబంధంగా పంటల ఎదుగుదలలో తోడ్పడతాయన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎరువులను పక్కదారి పట్టించినా, ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు విక్రయించిన వారి లైసెన్స్‌లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

### పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని మంత్రి అన్నారు. తాము పజలకు మంచి చేస్తుంటే అందుకు భిన్నంగా పనిగట్టుకుని వైసీపీ ఆలీ బాబా 40 దొంగల ముఠా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 2023–24 సంవ్సర కాలంలో పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 17 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో 2024–25 కాలంలో ఇదే పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 99 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందచేశామని మంత్రి తెలిపారు. రైతులకు మేలు జరిగే విధంగా ప్రణాళికలు రూపొందించి ఎక్కువ మొత్తంలో ఎరువులను అందచేశామని, సరైన వివరాలు తెలుసుకుని వైసీపీ నేతలు మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. కాకి లెక్కలు చెప్పి ఎన్నాళ్లు పబ్బం గడుపుకుంటారని మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రత్యేక వ్యవసాయ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా సహకార అధికారులు, జిల్లా మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్లు ,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**




విజయవాడ (చైతన్యరథం): భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలనే ప్రతిపాదనను బోర్డు సమావేశంలో పెట్టామన్నారు. పైలట్ ప్రాజెక్ట్‌గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండా కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు నైపుణ్యం పెంచే విధంగా శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతుందన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు.

సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తీసుకురానున్నామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పున:రుద్ధరిస్తున్నామన్నారు. సంక్షేమ ఫలాలు కార్మికులు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు సెస్ కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014–19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటుపై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు, అడిషినల్ సెక్రటరీ గంధం చంద్రుడు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్యరథం

# అర్హులందరికీ పథకాలు అందించాలి

- కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం
- మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ
- విద్యార్థులకు సైకిళ్లు, దివ్యాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ
- రూ.1.66 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం




అద్దంకి (చైతన్యరథం): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా కొరిశపాడులో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దండు రామకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలోని 56 మంది విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలకు విద్యార్థులు ఉత్సాహంగా రావడానికి సైకిళ్లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ శాతం లేకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేయడం లక్ష్యంగా నిర్ణయించుకున్నామని చెప్పారు. సైకిళ్లు పంపిణీ చేయడానికి అవసరమైన నిధులను సెంబ్‌కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు తమ సీఎస్ఆర్ నిధుల నుంచి ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు సైకిళ్లు అందజేయడంలో సెంబ్‌కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారు చూపిన చొరవను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. పాఠశాలలో చదువుకునే 6 నుండి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రాజకీయాలతో సంబంధం లేకుండా నాణ్యమైన వాటినే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 13 వేల రూపాయల వంతున తల్లుల ఖాతాలకు జమ చేశామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం శుభ పరిణామమని స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి మొత్తం 10,000 సైకిళ్లను అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థినీ, విద్యార్థులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం, గ్యాస్ పథకాలనూ అమలు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కూటమి వచ్చిన వెంటనే సుమారు 1.10 లక్షల వితంతు పెన్షన్లను అర్హులకు అందించామన్నారు.

ముందుగా రూ.1.66 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ ఆస్పత్రి నిర్మాణంతో పేదలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్‌లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. జగజ్జీవన్ రావు కాలనీలో రూ.31 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను కూడా మంత్రి ప్రారంభించారు.

### ఇంటింటికీ తెలుగుదేశం

అనంతరం కొరిశపాడులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి., సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతం చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వంలో పథకాల అమలు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొరిశపాడులో 15 మంది దివ్యాంగులకు మోటర్ ట్రై సైకిళ్లను మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటికి 110 మంది దివ్యాంగులకు వాహనాలను ఉచితంగా అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొరిశపాడు ప్రజలు మరో 20, 30 ఏళు వెనుతిరిగి చూడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.50 లక్షలతో ఎస్సీ కాలనీలో రోడ్లు, సైడ్ డ్రైన్లు వేయడంతోపాటు గ్రామంలో 150 విద్యుత్ స్తంభాలను వేశామన్నారు. కొరిశపాడు గ్రామంలో డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. అన్నదాతలకు ఇబ్బంది లేకుండా పొలాలకు వెళ్లే రోడ్లను కూడా అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## మద్యం దొంగలందరూ జైలుకెళ్లక తప్పదు

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): లిక్కర్ స్కాం తీగలాగితే జగన్‌రెడ్డి తాడేపల్లి డొంక కదులుతోందని, గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం దేశంలోనే అతి పెద్ద లిక్కర్ స్కామ్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం తయారీ కంపెనీలను తన గుప్పెట్లో పెట్టుకుని కమీషన్లు ఇచ్చిన కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు కట్టబెట్టి రూ.3.500 కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. మద్యం కంపెనీల నుంచి కమీషన్లు వసూలు చేయడానికి ఏడు అంచెల వ్యవస్థను అమలు చేశారని, డిస్టర్లరీల నుంచి నగదు రూపంలో ముడుపులు సేకరించి దాచేందుకు మద్యం మాఫియా డెన్‌లను ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు, కల్తీ మద్యం అమ్మి వేల మంది ప్రాణాలు హరించి, లక్షల మందిని అనారోగ్యాలతో ఆసుపత్రులకు చేర్చిన సొమ్ములో 12 అట్టపెట్టెల్లో దాచిన 11 కోట్ల రూపాయలు బయటపడిందని, ఇది కేవలం 0.001 శాతం మాత్రమే అన్నారు. మద్యం కుంభకోణంలో సూత్రధారులు, పాత్రదారుల ఆస్తులను జప్తు చేసి నష్టపోయిన కుటుంబాలకు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిట్ దర్యాప్తు లోతుకు వెళ్లే కొద్దీ సంచలన విషయాలు వస్తున్నాయన్నారు. పేదల రక్త మాంసాలతో వ్యాపారం చేసి వేల కోట్లు దోచుకున్నారని, ఆ పాపం ఊరికే పోదన్నారు. దొంగలందరూ జైలుకు వెళ్లక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

## బందరులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

- అవసరమైన మేరకు భూములు కేటాయిస్తాం
- జేకేఎస్‌హెచ్ ప్రతినిధులతో మంత్రి కొల్లు రవీంద్ర
- బందరు పోర్టు పరిసరాల్లో భూముల్ని పరిశీలించిన ప్రతినిధులు



మచిలీపట్నం (చైతన్యరథం): అవకాశాలను అందిపుచ్చుకుని మచిలీపట్నాన్ని అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధికి కేంద్రంగా మారుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్రంలో గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న జేకేఎస్‌హెచ్ సంస్థ ప్రతినిధులు, పోలెండ్ దేశానికి చెందిన పెట్టుబడిదారులు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మచిలీపట్నం పోర్టు సమీపంలో భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ పోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని వివరించారు. పోర్టు సమీపంలో ఏర్పాటు చేస్తే గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌కు మెరుగైన రవాణా సాధ్యం అవుతుందన్నారు. ప్లాంట్ ఏర్పాటు విషయంలో ఇతర ప్రాంతాల కంటే మచిలీపట్నం పోర్టు సమీప ప్రాంతాల అనుకూలతలను పెట్టుబడిదారులకు మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు.

## వివేకా హత్యకేసు దర్యాప్తు పూర్తి

**- సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ**

న్యూఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు పూర్తయిందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ఈ కేసులో వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు అంశంపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేసు దర్యాప్తు పూర్తయిందని సీబీఐ తెలిపింది. ఒక వేళ సుప్రీంకోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణ కొనసాగిస్తామంది. వివేకా కుమార్తె సునీత తరపు సీనియర్ కౌన్సిల్ మరో కోర్టులో ఉండటంతో విచారణకు న్యాయవాది సమయం కోరారు. దీంతో ధర్మాసనం విచారణను పాస్ ఓవర్ చేసింది. ఆ తర్వాత వాదనలు వినిపించేందుకు సిద్ధమని సునీత తరపు న్యాయవాది లూథ్రా.. ధర్మాసనానికి తెలిపారు. భోజనం విరామం తర్వాత బెంచ్ కొనసాగడం లేదని, మరో రోజు విచారణ చేపడతామని జస్టిస్ సుందరేశ్ తెలిపారు. తదుపరి విచారణ ఈనెల 19కి వాయిదా పడింది.

అవినాష్‌రెడ్డి సహా హత్య కేసులో ఉన్న పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఆదేశాలను సీబీఐ, సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అవినాష్ రెడ్డితో పాటు బెయిల్‌పై ఉన్న మిగతా నిందితులంతా సాక్షులను ప్రభావితం చేస్తున్నారని, సునీత తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ఇప్పటికే సుప్రీంకోర్టుకు తెలిపారు. హత్యకేసు సాక్షులను బెదిరిస్తున్న ప్రధాన నిందితుడు, స్థానిక ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరారు.

## నిర్దిష్ట ప్రణాళికలతో క్రీడల అభివృద్ధి

**- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**



విజయవాడ (చైతన్యరథం): నిర్దిష్టమైన ప్రణాళికలతో రాష్ట్రంలో క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయ కాన్ఫరెన్స్‌హాలులో శాప్ ఛైర్మన్ అధ్యక్షతన మంగళవారం శాప్ బోర్డు సభ్యులతో 85వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, శాప్ ఎండీ అజయ్ జైన్‌తోపాటు బోర్డు సభ్యులు పాల్గొని క్రీడాభివృద్ధిలో భాగంగా పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ముందుగా గత బోర్డు మీటింగ్‌లో తీర్మానించిన అంశాలు, కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని డీఎస్ఏలకు క్రీడాసామగ్రిని పంపిణీ చేసేందుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. శాప్ డిపార్టుమెంట్‌లో లీగల్ అడ్వయిజరీతోపాటు స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే ఏపీలో విడతల వారీగా క్రీడా అకాడమీల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు శాప్ ఛైర్మన్ వివరించారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని జిల్లాస్థాయి, జోనల్, రాష్ట్రస్థాయిలో నిర్వహించేందుకు బోర్డు సభ్యులు ఆమోదించారు. అలాగే పిఠాపురం, గోపాలపురం, కురుపాం, రాయచోటి, పాయకరావుపేట, కావలి, కొండేపి, తాడిపత్రి, కడపలో ప్రాంతాల్లో క్రీడావికాస కేంద్రాల నిర్మాణానికి, డోన్‌లో కేవీకే కాంపౌండ్ వాల్ నిర్మాణం, నరసన్నపేటలో సింథటిక్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణాల మంజూరుకు ఆమోదించినట్లు శాప్ ఛైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు కొవ్వాసు జగదీశ్వరి, ఇ.రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్.రాజు, ఎస్.సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎ.రమణారావు, ఎండీ రమేష్ కుమార్, శాప్ ఏఓ ఆర్.వెంకట పాల్గొన్నారు.

# మునిగిపోతున్న నావ వైసీపీ

- దానిని కాపాడుకునేందుకే జగన్ ఆరాటం
- పరామర్శల పేరుతో విధ్వంసానికి కుట్రలు
- వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ నిర్వీర్యం
- గాడిన పెడుతున్న సీఎం చంద్రబాబు
- మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు
- రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశం
- చివరి ఎకరం వరకు సాగు నీరందేలా చూడాలని మార్గనిర్దేశం

గుడివాడ (చైతన్యరథం): వైసీపీ మునిగిపోతున్న నావ అని..ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా దానిని కాపాడుకోవడానికేనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్రంలో కక్షసాధింపు రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతేకానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.

కృష్ణా జిల్లా పెడన, గుడివాడ నియోజకవర్గాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం పర్యటించారు. గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ ఒక ఏడాది వరదలు వస్తే, రెండు, మూడు సంవత్సరాలకు సరిపడేలా వాటర్ మేనేజ్మెంట్ ద్వారా నీరు నిల్వ చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. నాడు రూ.1350 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే, పట్టిసీమ కాదు ఒట్టి సీమ అని జగన్ విమర్శించాడు. ఆ విమర్శల్లో డొల్లతనాన్ని నిరూపిస్తూ కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు తీసుకొచ్చి రూ.50 వేల కోట్ల ఆదాయం సృష్టించాం. వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన సాగునీటి సంఘాలకు చంద్రబాబు పునరుజ్జీవం పోయడంతో ఇరిగేషన్ వ్యవస్థ బాగు పడింది. వైసీపీ పాలనలో 5 ఏళ్ళు కాలువల్లో పూడిక తీత, డీ సిల్టింగ్ పనులు చేయలేదు. ఈ పనులకు వైసీపీ ప్రభుత్వంలో కనీసం రూ.100 కోట్లు కూడా కేటాయించకపోతే, కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదే రూ.700 కోట్లతో కాలువలు పూడికతీత పనులు చేపట్టాం. శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉంటే వైసీపీ 5ఏళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా మరమ్మతులకు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీశైలం ప్లంజ్ పూల్ మారమ్మతులకు, ధవళేశ్వరం గేట్ల మరమ్మతులకు రూ. 350 కోట్లు కేటాయించామని మంత్రి నిమ్మల తెలిపారు.

**విధ్వంసం సృష్టించేందుకే..**

మద్యం కుంభకోణంలో జగన్ ముఠా దోపిడీ సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని ధ్వజమెత్తారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు.

2024లో జగన్ నుండి.. ఏపీ ప్రజలు విముక్తి పొందారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన కంటే దారుణంగా ఉండే.. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి ఎందుకు కోరుకుంటారని వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. భవిష్యత్తులో ఇప్పుడున్న11 సీట్లు కూడా రావనే భావనతో.. రాష్ట్రంలో అశాంతి, అరాచకం సృష్టిస్తున్నారంటూ జగన్ వైఖరిపై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తాడేపల్లి కొంప దాటి బయటికి వచ్చిన దాఖలాలు ఉన్నాయా అంటూ జగన్ ను సందర్భంగా నిలదీశారు.



**లాకులు, కాలువల పరిశీలన**

అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి గుడ్లవల్లేరు లాకులను పరిశీలించారు. కృష్ణా డెల్టా ఈస్టర్న్ కెనాల్ కింద ఉన్న గుడివాడ, పెడన కైకలూరు నియోజకవర్గాల్లో సాగు నీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈస్టర్న్ కెనాల్ కు 10,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నా, దిగువకు సాగు నీరు అందని పరిస్థితి ఉంది.. సీఈ దగ్గర నుండి కింద స్థాయి ఉద్యోగులు అందరూ కాలువలపై తిరుగుతూ సాగు నీటి సరఫరాను పర్యవేక్షించాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో చివరి ఎకరం వరకు సాగు నీరు అందేలా చూడాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

# టీడీపీ హయాంలోనే గీత కార్మికులకు పెద్దపీట

- నిన్న మద్యం దుకాణాల్లో, నేడు బార్‌ల్లో పదిశాతం కేటాయింపు
- రాజకీయంగానూ ఉన్నత పదవులు
- సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న టీడీపీ
- ఐదేళ్ల పాలనలో జగన్ చేసింది సున్నా
- ఇవన్నీ మరిచి సాక్షిలో అబద్ధాలతో విషపురాతలు
- గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి

మంగళగిరి (చైతన్యరథం): కల్లుగీత కార్మికులకు ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన మేలు ఒక్కటీ లేదని.. దీనిపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన బార్ పాలసీలో పది శాతం బార్‌లు గీత కార్మికులకు ఇవ్వాలనే నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. గతంలో మద్యం షాపుల్లో కూడా పది శాతం వాటా కేటాయించి గీత కార్మికులకు సీఎం చంద్రబాబు అండగా నిలిచారు. ఇది మింగుడుపడని వైసీపీ నేతలు ఆ పార్టీ కరపత్రం సాక్షిలో పచ్చి అబద్ధాలు, దుర్మార్గపు విషపు రాతలు రాయిస్తున్నారు. సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న పార్టీ టీడీపీ. తెలుగుదేశం పార్టీ స్థాపించాక స్థానిక సంస్థల ఎన్నికల్లో 20 శాతం రిజర్వేషన్ ఇచ్చి బీసీలకు అండగా నిలిచింది. ఆ 20 శాతాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 33 శాతానికి పెంచారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా వచ్చిన రిజర్వేషన్లలో 10 శాతం పీకేసిన జగన్ నేడు దుర్మార్గపు రాతలు రాయించడం సిగ్గుచేటు అని గురుమూర్తి ధ్వజమెత్తారు.

**ఐదేళ్లలో రూపాయి సాయం చేశారా?**

చంద్రబాబు విద్యలో తీసుకు వచ్చిన సంస్కరణల కారణంగానే బీసీ వర్గాలు చదువుకుని నేడు ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కల్లు గీత కార్మికులు తాటిచెట్ల నుండి పడి ప్రమాదాలకు గురైతే ఒక్క రూపాయి ఇచ్చారా? 2014 -2019 మధ్య కల్లు గీత కార్మికులు ప్రమాదానికి గురైతే చంద్రన్న బీమా కింద ఆదుకున్నాం. ప్రమాదాలకు గురై ఎవరైనా అంగవైకల్యం పొందితే వయసుతో సంబంధం లేకుండా పింఛన్ ఇచ్చాం. కల్లు గీత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛన్ పథకాన్ని తెచ్చింది టీడీపీ. గీత కార్మికులకోసం ఆదరణ పథకాన్ని తీసుకువచ్చి.. పదివేల రూపాయల నగదు, సైకిళ్లను లక్ష మందికి అందించాం. అంతే కాకుండా.. బడ్జెట్‌లో గ్రూప్ రుణాలు, వ్యక్తిగత రుణాలు రూ.210 కోట్లు కార్పొరేషన్ ద్వారా



అందించాం. జగన్ ఐదేళ్లలో ఏ ఒక్క కార్మికుడికైనా ఒక్క రూపాయి ఇచ్చారా? దమ్ముంటే చెప్పండి. కరోనా టైంలో కల్లు గీస్తే ఉంటే.. కేసులు పెట్టి హింసించిన చరిత్ర మీది. గీత కార్మికుల గురించి మొదటిసారి ఆలోచన చేసింది అన్న నందమూరి తారకరామారావు. నాడు రంపచోడవరం వద్ద పందిరిమామిళ్లలో 50 ఎకరాలు స్థలం కేటాయించి తాటి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం తాటి ఉత్పత్తులకు 20 లక్షలు కేటాయించి ప్రోత్సహిస్తే.. తరువాత వచ్చిన మీ దగుల్బాజీ ప్రభుత్వం దాన్ని బుట్టదాఖలు చేసింది. నీరా, తాటి బెల్లం ఉత్పత్తులను ముందుకు తీసుకెళ్లేందుకు మేము మళ్లీ ప్రతిపాదించాం. తడ నుండి ఇచ్ఛాపురం వరకు తాటి, ఈత వనాలు పెంచితే.. భవిష్యత్‌లో ఒక పరిశ్రమగా ఏర్పడుతుంది.. అంతే కాకుండా వరదల సమయంలో గ్రామాలను కాపాడుతుందని దూరదృష్టితో ముందుకు వెళ్లిన చరిత్ర నారా చంద్రబాబునాయుడిది. నేడు లక్షమంది బీసీ బిడ్డలకు కుట్టుమిషన్‌లు ఇవ్వబోతున్నాం. గతంలో బీసీ భవన్‌ల పనులను వైసీపీ మూలన పడేసింది. మేము వాటిని మళ్లీ మొదలు పెడుతున్నామని గురుమూర్తి తెలిపారు.

**పిచ్చిరాతలు మానుకోవాలి**

జగన్ హయాంలో గీత వృత్తిని నిర్వీర్యం చేశారు. అంతేకాకుండా కల్తీ మద్యం తెచ్చి ప్రజల ప్రాణాలు తీశారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో 27 మంది చనిపోయారు. ఇది మీ కళ్లకు కనిపించడంలేదు. పట్టణాలకు 100 కిలోమీటర్ల అవతల కల్లుగీత షాపులు ఉండాలని చెప్పి వారి పొట్ట కొట్టింది నిజం కాదా. గీతన్నలకు పెద్దన్న చంద్రన్న. ఇది నగ్నసత్యం. దీన్ని ఎవరూ కాదనలేరు. టీడీపీ వచ్చాకే గీత కులాలకు సంబంధించి అంకెం ప్రభాకరరావు, కొనకళ్ల నారాయణ, కాగిత వెంకట్రావు, కేతు కృష్ణమూర్తి, నేడు మంత్రి సుభాష్, అనగాని సత్యప్రసాద్, పితాని సత్యనారాయణ, రెడ్డి సుబ్రహ్మణ్యం, తదితరులు పెద్ద పదవులు పొందారు. గౌడ జాతికి పెద్ద పీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గర్వంగా చెబుతున్నా. ఇకనైనా వైసీపీ పిచ్చి రాతలు మానుకోవాలని గురుమూర్తి స్పష్టం చేశారు.





# ఆక్రమణల చెరలో చెరువు

- చర్యలు తీసుకోవాలని గ్రామస్థుడి వినతి
- వివిధ సమస్యలపై తరలివచ్చిన ప్రజలు
- అర్జీలు స్వీకరించిన శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు

మంగళగిరి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం గుండుపాడు రెవెన్యూ పరిధిలోని దోర చెరువు ఆక్రమణకు గురైందని అధికారులు చర్యలు తీసుకుని ఆక్రమణదారుల నుండి చెరువును రక్షించాలని టి. నాయుడు పాలెం గ్రామానికి చెందిన రాజు... టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై తరలి వచ్చిన ప్రజల నుండి మంగళవారం శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగికి చెందిన గొల్లపూడి పెద్ది రాజు అర్జీ ఇస్తూ.. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గత ప్రభుత్వం చేపట్టిన నాడు- నేడు పనులు మధ్యలో నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని.. దయచేసి పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు సమస్య లేకుండా చూడాలని అభ్యర్థించారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం కేతనకొండకు చెందిన పత్తి వెంకటనర్సమ్మ అభ్యర్థిస్తూ.. తన తల్లి పేరున ఉన్న భూమిని కొమ్మారి శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆక్రమించుకొని తమపై దౌర్జన్యం చేస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మిక్కిలినేని వెంకటేశ్వరరావు అభ్యర్థిస్తూ... గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తనకు తన తాత ఇచ్చిన భూమి తన తమ్ముడి పేరుతో నమోదుచేస్తే.. అతను తన కూతురికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడని.. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశాడు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే : ఎమ్మెల్యే అదితి



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం విజయనగరం మండలం పినవేమలి, రాకోడు, జొన్నవలసలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పి-4 పథకం ద్వారా రాష్ట్రంలో పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారికి ఏ ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించే బాధ్యత తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలందరూ ఆనందంగా కుటుంబాలతో ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. నాయకులు పూసపాటి రాజేష్ బాబు, వేచలపు శ్రీనివాసరావు, కనకల రాంబాబు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రా ప్రీమియర్ లీగ్... సీఎంకు ఆహ్వానం



విజయనగరం (చైతన్యరథం): విశాఖ స్టేడియం వేదికగా ఈ నెల 8న ఆంధ్రా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్.. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ రావు వెంకట సుజయకృష్ణ రంగారావు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం అమరావతిలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ విశేషాలు సీఎం, లోకేష్‌కు వివరించారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఎజెండా



పెదన (చైతన్యరథం): నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఇరిగేషన్ అధికారుల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, పెదన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కాలువలు, డ్రైన్ల ప్రస్తుత పరిస్థితిపై.... ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అధికారులు, నీటి సంఘాల కమిటీ పెద్దల నుండి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి రామానాయుడు అనంతరం గుడ్లవల్లేరు లకుల వద్దకు వెళ్లి నీటి పరిస్థితి తెలుసుకున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఏడాదిలో రైతు సంక్షేమానికి ఎంతో చేశాం? రానున్న నాలుగేళ్లలో రైతులను సంతోషపరిచేలా కాలువలు, డ్రైన్లను అభివృద్ధి పరుస్తాం కూటమి ప్రభుత్వానికి రైతులు అండగా నిలవాలి కృష్ణ డెల్టా శివారు ప్రాంతాలకు సైతం నీరు అందించే బాధ్యత నాది కాలువల వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఫీల్డ్ విజిట్ చేశాం. వర్ష భావంతో కెనాల్స్ పైనే ఆధార పడాల్సి వస్తుంది. రెవెన్యూ,ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ... కెనాల్స్ నీటి ప్రవాహం తగ్గకుండా పనిచేయాలని ఆదేశాలు ఇచ్చాం. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తి ఉండదు... చర్యలు తీసుకుని తీరుతాం. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఏజెండా వర్షాభావం తలెత్తిన నీటి కొరత తలెత్తకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు చంద్రబాబు ముందు చూపుతూనే నిర్మించిన పట్టి సీమా వల్లనే ,నేడు నీటి స్థిరీకరణ జరిగింది.పట్టిసీమ వట్టి సీమనీ జగన్ అన్నాడు... 13వందల కోట్లతో నిర్మిస్తే 50వేల కోట్ల ఆదాయం వచ్చింది ఆఖరి రైతు వరకు ప్రభుత్వంపై సంతృప్తిగా ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం.జగన్ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం 100 కోట్లు ఖర్చు చేస్తే...ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం700కోట్లు ఖర్చు చేసింది.గత ప్రభుత్వ పాపాలు... నీటి వ్యవస్థలకు శాపాలుగా మారాయి.ప్రజల నీటి అవసరాన్ని గుర్తించిన చంద్రబాబు.... ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారు.సమన్వయం చేసుకుంటూ శివారు ప్రాంతాలకు నీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు సహకరించాలి.

ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... శివారు ప్రాంతమైన పెదనలో ప్రతి ఏటా నీటి ఎద్దడి తలెత్తేది. సమస్యలపై నేను ఒక్కసారి మంత్రి రామానాయుడుతో మాట్లాడితే ఆయన రెండు సార్లు ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎలా కష్టపడ్డానో మంత్రిగా రైతుల సమస్యలపై రామానాయుడు స్పందిస్తున్నారు.

# అన్నదాతల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

- రైతు క్షేమమే ధ్యేయమని... దేశానికి వెన్నుముకైన అన్నదాతకు అండగా ఉంటాం
- రైతులు సాంకేతికతను అందిపుచ్చుకునేలా అవగాహన కార్యక్రమాలు...
- సాగు ఖర్చును తగ్గించేందుకు రాయితీతో డ్రోన్ల పంపిణీ
- సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి... ప్రతి ఎకరాకు నీళ్లు అందేవిధంగా ఏర్పాట్లు
- రైతులకు మేలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ



అమరావతి (చైతన్యరథం): రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా, రైతన్నల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధికి బాట అనే నినాదాన్ని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నేటి వరకూ తమ ప్రథమ ప్రాధాన్యం రైతాంగానికే అని మంత్రి అచ్చెన్నాయుడు చెబుతున్నారు. ఆయన మాటలకు అనుగుణంగా జిల్లాలో రైతులను ఆదుకునేందుకు, వారికి నైతిక, ఆర్థిక మద్దతు ఇచ్చేందుకు మంత్రి అచ్చెన్న చేపడుతున్న పనులు, అమలు చేస్తున్న ప్రణాళికలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. దేశాన్ని ముందుకు నడిపే అన్నదాతకు అండగా ఉంటూనే, కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం దక్కే విధంగా ముఖ్యంగా పంట చేతికి అందాక గిట్టుబాటు ధర దక్కే విధంగా అచ్చెన్నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రకృతి వ్యవసాయానికి సరైన రీతిలో ప్రోత్సాహం అందిస్తున్నారు. అలానే ఉద్యానవన పంటలకు సైతం ప్రోత్సాహం అందిస్తున్నారు. వ్యవసాయం రంగంలో ఆధునిక సాంకేతికతను అందుకుని సంబంధిత రంగంలో ఫలితాలు అందుకునే విధంగా సబ్సిడీపై డ్రోన్లను సైతం అందిస్తున్నారు.

**అచ్చెన్నాయుడు చొరవ.... అద్భుతమైన సత్ఫలితాలు**

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన శాఖ పరిధిలో అన్నదాతలకు మరింత మేలు చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ముఖ్యంగా రైతాంగంలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, వారికి ఆర్థిక సాయం చేసేందుకు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పరంగా అందే రాయితీలూ, ఇతర ప్రయోజనాలూ దక్కేందుకు ఆయన చొరవ చూపిస్తుండడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే పెట్టుబడి సాయం పేరిట ఏడు వేల రూపాయలు (కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించే మొత్తం) అందించారు. అలానే ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎక్కడా ఏ రైతుకూ ఏ ఇబ్బందీ లేకుండా సబ్సిడీలపై విత్తనాలు మరియు ఎరువులు అందిస్తున్నారు. గతంలో ఈ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. వైకాపా ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు ఆ రోజూ సాగు నీటి రంగానికి కానీ వ్యవసాయ రంగానికి కానీ ఎటువంటి సాయం అందించిన దాఖలాలు లేవు. అలానే పంట పండినా గిట్టుబాటు ధరలు లేక రైతులకు కన్నీళ్లే మిగిలాయి. కానీ అచ్చెన్న సారథ్యంలో ఉన్న వ్యవసాయ శాఖ నేడు భిన్నంగా పనిచేస్తూ, రైతులకు అద్భుతమైన సత్ఫలితాలను ఇస్తూ మంచి రాబడి వచ్చేలా చొరవ చూపుతోంది.

**రైతన్నలకు భరోసా ఇస్తూ... ఆత్మస్థైర్యం పెంపొందిస్తూ**

ముఖ్యంగా నేల సారం గుర్తించే భూ సార పరీక్షలు, అలానే ప్రకృతి వ్యవసాయంతో మంచి ఫలితాలు అందుకునే విధంగా చర్యలు తీసుకుంటూ ఉన్నారు. ముఖ్యంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సహజ పద్ధతులలో వ్యవసాయం చేసి దిగుబడులు దక్కించుకునే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉద్యానవన పంటల సాగు మంచి ఆదాయాలను ఇస్తుంది. ఈ దిశగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కొన్ని పంటలకు ధరలు పడిపోయిన సందర్భాల్లో మంత్రి అచ్చెన్న చొరవ చూపి తనదైన స్థాయిలో మిగతా అధికారులను సమన్వయ పరిచి, వ్యాపార వర్గాలతో మాట్లాడి రైతులకు భరోసా ఇస్తున్నారు. 90% రాయితీతో పశువుల షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నేల సారాన్ని పెంపొందించే సూక్ష్మ పోషకాలను అందిస్తున్నారు. 50% రాయితీతో వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేశారు. అలానే ధాన్యం కొనుగోళ్ల విషయమై గతంలో కన్నా భిన్నంగా ఈ సారి పారదర్శకంగా వ్యవహరించి సంబంధిత రైతాంగంలో ఆనందం నింపారు. ఒకప్పుడు అంటే వైకాపా ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు పెద్దగా నిధులు కేటాయించిన సందర్భాలు లేవు కానీ మంత్రి అచ్చెన్న చొరవతో ఈ సారి నిధుల కేటాయింపు భారీగా జరిగాయి. అలానే రైతాంగానికి ఊతం ఇచ్చేందుకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు ఇచ్చిన వైనం క్షేత్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది.

**సాగునీటి రంగంలో జలకళలు**

ధరల స్థిరీకరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలకు, మంత్రి అచ్చెన్న చొరవ తోడవడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఒకప్పుడు సాగునీటి రంగంపై ఏ రోజూ ఏ సందర్భంలో కూడా వైకాపా ప్రభుత్వం శ్రద్ధ తీసుకునేది కాదు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం కీలక వ్యవసాయ శాఖ దక్కడంతో శ్రీకాకుళం జిల్లాలో చిన్న చిన్న ఎత్తిపోతల పథకాల నిర్వహణకు సైతం నిధులను విడుదల చేయడంతో ఇప్పుడంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అచ్చెన్న సారథ్యాన ఆక్వా రంగానికి కూడా సరైన ఊతం లభిస్తుంది. సంబంధిత రైతులకు సబ్సిడీలపై పరికరాలు, యంత్రాలు అందుతున్నాయి. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఆక్వా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్న అభియోగాలు ఉన్నాయి. అసలు ఆ రంగానికి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు కష్టాలు తెలిసిన నేతగా మంత్రి అచ్చెన్న నేడు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు లభిస్తుండడం ఆనందదాయకం.

**సస్య కేదారం చెంత సంక్షేమ ఫలాలు**

గత ప్రభుత్వం పాలించిన ఐదేళ్లలో ఏ రోజూ సాగు రంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. కానీ ఈ రోజు ఆ గ్రహణం వీడి... అద్దు తొలగిపోయింది. మంచి రోజులు మంచి ప్రభుత్వం రూపంలో వచ్చాయి. వ్యవసాయమే తమ జీవనాధారంగా ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సారథ్యాన మంచి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలా పెట్టుబడి రూపంలోనూ దిగుబడి రూపంలో పంట కొనుగోలు రూపంలోనూ సాయం అంది రైతులకు మేలు జరుగుతుంది. దేశ ఆర్థిక ప్రగతిలో భాగం అయ్యేందుకు వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం కల్పిస్తోంది కూటమి ప్రభుత్వం. ఇందుకు చేపడుతున్న చర్యలు ముఖ్యంగా పెట్టుబడి సాయం రూపంలోనూ అలానే సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందిస్తున్న పద్ధతులలోనూ ఎక్కడా ఏ లోటూ లేకుండా చర్యలు చేపడుతుంది. సాగు రంగం బాగుండి... రైతు బాగుంటే దేశం బాగుంటుందన్న నినాదంతో ప్రభుత్వం పనిచేస్తుంది.

## బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



గుంటూరు (చైతన్యరథం): తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించడం వలన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ప్రపంచ తల్లి పాలోత్సవాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాల వలన అన్నింటా నష్టం జరుగుతుందన్నారు. బాలికలు, బాలురను సమానంగా పెంచాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసూన పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**●భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది**

**●కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అంతేకాకుండ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ఫ్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు.

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిపోయి పరిశ్రమలు స్థాపనకు ఇండస్ట్రీయలిస్టులు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్సు సరిగ్గా వసూలు కావడం లేదని, వారి రక్షణ కోసం సెస్సు వసూళ్లపై దృష్టిసారించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తసుకురానున్నామని తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ...** రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పునఃరుద్దరిస్తున్నామన్నారు. కార్మికులు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆదేశాల మేరకు సెస్సు కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014-19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటుపై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యాయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

# సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**● ట్రస్టు తరపున ఇద్దరికి ట్రై సైకిళ్లు.. పలువురుకి ఆర్థిక సహాయం... మందులు పంపిణీ**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సమాజ సేవ చేసేందుకు బాధ్యత కలిగిన పౌరులంతా ముందుకు రావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక తిలక్ రోడ్డులోని నగర తెలుగుదేశం పార్టీ అలాగే తన కార్యాలయం వద్ద తన భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ప్రతిభ కలిగిన పలువురు విద్యార్థులకు ఫీజు నిమిత్తం, పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం, ఒక ఏడాదిన్నర వయస్సు కలిగిన బాలుడికి మూడు నెలలకు సరిపడే మందులను అందచేశారు. అలాగే ఆర్ఎస్ న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారు అందించిన రెండు ట్రై సైకిళ్లను దివ్యాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో అనేక మంది సంపన్నులు ఉన్నారని, వారంతా పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. వారంతా ముందుకు వస్తే నగరంలో కొన్ని సమస్యలు తగ్గుతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పి-4 ద్వారా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు సంకల్పించారని, దాని కోసం మార్గదర్శకులను ఎంపిక చేసి ఆ పేద కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. పి-4 ద్వారా నగరంలోని పలు బంగారు కుటుంబాలను తాను కూడా దత్తత తీసుకోనున్నట్టు తెలిపారు. నిరాదరణకు గురైన వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సామాజిక సేవలో తరిస్తున్న ఆర్ఎస్ న్యూరో మల్టీ స్పెషాలిటీ నిర్వాహకులు వైద్యులు కాపు, స్వాతిలను అభినందించారు. వారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

# శిశువు వైద్య ఖర్చులకు రూ.5 లక్షల ఎల్‌వోసీ చెక్కు అందజేత

**●మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో శిశువు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేసిన నాయకులు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలోని ప్రజలు కష్టకాలంలో ఉంటే తక్షణమే స్పందించి మంత్రి నారా లోకేష్ వారికి అండగా నిలుస్తున్నారని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అన్నారు. మంగళగిరి పట్టణం 31వ వార్డుకు చెందిన చుండూరి నాగలక్ష్మి నెలలు నిండకుండానే మగ శిశువుకు జన్మనిచ్చారు. ఆ శిశువు తక్కువ బరువుతో పుట్టడంతో అనారోగ్యానికి గురి అయ్యాడు. దీనితో తల్లిదండ్రులు విజయవాడలోని నోరి మెడికేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని టీడీపీ నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ రూ. 5,00,000 లను సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు శిశువు ఇంటికి వెళ్లి తండ్రి మణిధర్నాయుడుకు మంజూరు పత్రాన్ని అందజేశారు. లక్షల విలువైన చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు చుండూరి నాగలక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ పేదల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని, నిరుపేదలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఆసుపత్రి ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్‌వోసీ చెక్కులు మంజూరు చేయిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు టీడీపీ అధ్యక్షులు షేక్ కరీముల్లా,వార్డు ప్రధాన కార్యదర్శి పిల్లి సంపత్, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు వంగర హనుమాన్, బిట్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలోనే ప్రభుత్వం : ఎమ్మెల్యే గద్దె రమ్మోహన్

**● వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రతి నెలా ప్రచార కార్యక్రమాలు**




విజయవాడ (చైతన్యరథం): దేశంలోని తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లో వాట్సాప్ గవర్నెన్స్ ప్రచార కార్యక్రమం మంగళవారం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల చేతిలో ప్రభుత్వాన్ని పెట్టారన్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సుమారు 500కు పైగా సేవలను 95523 00009కు వాట్సాప్ చేయడం ద్వారా పొందవచ్చునని చెప్పారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్‌ను సైతం ఈ నెంబరుకు సందేశం పంపడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళకుండానే వాట్సాప్ ద్వారా పొందవచ్చునని చెప్పారు. ప్రజల చేతిలో ప్రభుత్వాన్ని ఉంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజలు తెల్సుకోవడమే కాకుండా తమ తోటి వారికి కూడా ఈ సౌకర్యం గురించి తెలియజేయాలన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి నెల 5వ తేదిన విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

# రూ.18 వేలు ధర పలికిన కేజీ పులస చేప



పశ్చిమగోదావరి (చైతన్యరథం): ప్రస్తుత సీజన్లో ఇప్పటికే 2 సార్లు వరద పోటెత్తినా పులస చేపలు మాత్రం జాలర్లకు పెద్దగా చిక్కడం లేదు. గంగమ్మ ఈ సారి తమకు పెద్దగా కనికరించడం లేదని జాలర్లు చెబుతున్నారు. అయితే పులస చేపల లభ్యత ఇంత కఠినంగా మారడంతో ప్రభుత్వం, మత్స్యశాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టాల్సిన ఆవశ్యకత కనిపిస్తుంది. పులస నలుసయిపోయింది. అసలు దొరకడమే గగనమైపోయింది. గోదావరికి కొత్తనీరు పులస మాత్రం పెద్దగా జాలర్ల వలలకు చిక్కడం లేదు. దొరికినా అవి కేజీకి మించడం లేదు. దీంతో దొరికే అర కొర పులసలకు భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో పులసలు దొరికితే తమకు ఇవ్వాలని కొందరు ముందుగానే ఆర్డర్లు ఇస్తున్నారు. తాజాగా యానాం రేవులో కేజీ నుంచి కేజీన్నర బరువున్న పులస చేప వేలంలో రూ.18,000 ధర పలికింది. ఎంత రేటు పెట్టెనా సరే ఆలోచించకుండా చెల్లించి కొనుగోలు చేసేందుకు పులస ప్రియులంతా ముందుకొస్తున్నారు. దీంతో వాటికి భారీ డిమాండ్ ఏర్పడింది.

సముద్రంలో ఉండే విలస చేపలు సంతానోత్పత్తి కోసం వలసపోతూ వర్షాకాలంలో గోదావరి వంటి మంచినీటి నదుల్లోకి ప్రవేశిస్తాయి. వరదల సమయంలో వందల కిలోమీటర్ల దూరం నుంచి ఎదురు ఈదుకుంటూ వచ్చే ఈ చేపలు ఎర్రనీటిలోకి చేరిన తర్వాత పులసలుగా మారతాయి. ఎదురీదడం వల్లే వాటికి అంత టేస్ట్ వస్తుంది. వాటి ప్రత్యేక రుచికి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కొన్ని సంవత్సరాలుగా వేట యథేచ్ఛగా సాగింది. అయితే జల కాలుష్యం, గుడ్లు పెట్టక ముందే వేట జరగడం వల్ల పులస లభ్యత స్పష్టంగా తగ్గిందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు.

# సీఎం చంద్రబాబు ఆలోచనకు ప్రతిరూపమే అన్న క్యాంటీన్



కనిగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు ప్రతిరూపమే అన్న క్యాంటీన్ అని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కనిగిరి పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనానికి వచ్చిన వారితో మెనూ, రుచి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద వర్గాలకు అన్న క్యాంటీన్ అన్నపూర్ణ లాంటిదన్నారు. అన్న క్యాంటీన్ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లేట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రైతు బజారును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ కృష్ణమోహన్ రెడ్డి, తెదేపా నాయకులు సురేష్, బడే తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మద్యం స్కామ్ బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది : ప్రత్తిపాటి

● ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబుకి.... విషపూరిత మద్యంతో ప్రాణాలు తీసిన జగన్ మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలి



చిలకలూరిపేట (చైతన్యరథం): నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు మాత్రమే రాష్ట్రంలో అమ్మాలని, ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని నిర్మొహమాటంగా చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రజల ప్రాణాలు పోయినా పర్లేదు... వారితో విషపూరిత మద్యం తాగించి.. నా ఖజానా నింపండి అని తనపార్టీవారిని, అధికారుల్ని పీడించి రూ.3,700కోట్లు కొల్లగొట్టాడు జగన్‌రెడ్డి. ఒకరిది ప్రజల హితం కోరే స్వభావమైతే.. మరొకరిది స్వార్థపూరిత నిరంకుశ విధానం. ఇద్దరి మధ్య ఉన్న బేధాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. మద్యం పాలసీ అంటే కేవలం ఆదాయంగా చూసే నాయకులకు భిన్నంగా చంద్రబాబు మద్యం పాలసీని అమలు చేస్తున్నారు. మద్యం పాలసీ అంటే కేవలం ప్రభుత్వానికి వచ్చే ఆదాయంగా మాత్రమే చూసే ముఖ్యమంత్రులకు భిన్నంగా చంద్రబాబు సెప్టెంబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని రాష్ట్రంలో అమలుచేయనుండటం నిజంగా గర్వించాల్సిన విషయం. జగన్ హయాంలో ఏపీ మద్యం ఆదాయం పొరుగు రాష్ట్రాలకు వెళ్తే, ఇప్పుడు పొరుగు రాష్ట్రాల్లో మద్యం ఆదాయం తగ్గడం చంద్రబాబు మద్యం పాలసీలో ప్రవేశపెట్టిన సంస్కరణల ప్రభావమేనని చెప్పాలి.

**జగన్ మద్యం స్కామ్ బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది..**

జగన్ మద్యం స్కామ్... బోఫోర్స్ స్కామ్ కంటే ఘోరమైంది. నాడు బోఫోర్స్ యుద్ధవిమానాల కొనుగోలులో అవినీతికి పాల్పడినందున దేశ భద్రత.. ప్రజల రక్షణకు ఎలాగైతే కనిపించని ప్రమాదం వాటిల్లిందో.. అంతకు 100 రెట్ల ప్రభావం జగన్ మద్యం స్కామ్ వల్ల రాష్ట్రప్రజానీకం అనుభవించింది.. నేటికీ అనుభవిస్తోంది. ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా పెట్టి వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా విషపూరిత మద్యం అమ్మకాలు సాగించింది. బలహీనులైన మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడి వైసీపీ నేతలు వేలకోట్లు కొల్లగొట్టారు. అటువంటి వారి పాపాల భారాన్ని నేడు రాష్ట్రంలోని జైళ్లుకూడా మోయలేని పరిస్థితి.

**జగన్ ముఖ్యమంత్రిగా ఉండటమే అన్ని అనర్థాలు..ఆకృత్యాలకు కారణం**

క్రిమినల్ మనస్తత్వమున్న జగన్.. ముఖ్యమంత్రి స్థానంలో ఉండటమే రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అనర్థాలు, ఆకృత్యాలకు కారణం. మద్యం సహా ఇసుక, ల్యాండ్, శాండ్.. సిలికా, క్వార్ట్జ్ ఆఖరికి మట్టి సహా ప్రకృతి సంపదను, ప్రజల.. ప్రభుత్వ ఆస్తుల్ని యథేచ్ఛగా దోచేసిన జగన్ ఆయన పార్టీనేతలు ఇప్పటికీ చింతచచ్చినా పులుపు చావలేదన్నట్టే మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కామే లేనట్టు.. మద్యం అమ్మకాల్లో తామే తప్పుచేయనట్టు.. తమకేమీ తెలియనట్టే బుకాయించడం గుండెలు తీసిన జగన్ బంట్లుకే సాధ్యం.

**తాము అమాయకులమనే నోళ్లన్నీ జైలుగోడల్లో మూతపడతాయి**

మద్యం కుంభకోణం గుట్టుమట్లు బయటపడుతున్నా.. నిందితులు ఒక్కొక్కరు పట్టుబడుతున్నా.. ప్రజల రక్తాన్నిపీల్చి దోచి, దాచిన నోట్లకట్టలు కళ్లముందు కనిపిస్తున్నా... సిట్ విచారణలో రోజుకో కొత్త కుట్రకోణం వెలుగుచూస్తున్నా.. ఇంకా నిస్సిగ్గుగా తమకే పాపం తెలియదన్నట్టు మీడియాముందు వేషాలేస్తున్న వారితో పాటు, తాము అమాయకులం.. సచ్ఛీలురం.. తమపై పాలకుల కక్షసాధింపులకు పాల్పడుతున్నారంటున్న వైసీపీ నేతల మురికినోళ్లు, జైలుగోడల మధ్యకు చేరాక మూతపడతాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# పేదలకు భరోసా సీఎం సహాయనిధి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




వినుకొండ (చైతన్యరథం): పేద రోగులకు సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు వెంటనే మంజూరు చేసి ధైర్యం అందిస్తూ ఆర్థిక భరోసా ఇస్తున్న సీఎం చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలిపారు. ఎవరు అనారోగ్య సమస్యలకు అప్పుచేసి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం ఆ ఖర్చును సీఎం సహాయ నిధి ద్వారా చెల్లించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాలు వైద్యం కోసం అప్పుల పాలు అవ్వకూడదన్న ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేసి చంద్రబాబు నాయుడు ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారని తెలిపారు. నియోజవర్గంలోని 60 మంది లబ్ధిదారులకు 41 లక్షల69 వేలు చెక్కులను బాధితులకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు చేతుల మీదగా అందజేశారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో వినుకొండ నియోజకవర్గంలోని 647 మంది బాధిత కుటుంబాలకు 4 కోట్ల 55 లక్షలు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసే ఆదుకోవడం జరిగిందన్నారు. సీఎం సహాయనిది అందుకున్న బాధితులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే నా తొలి ప్రాధాన్యత : వెనిగండ్ల రాము

●ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి నా తొలి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రజల కోసం గుడివాడ ప్రజావేదిక కార్యాలయం అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ గుడ్లవల్లేరు మండలం సింగలూరు గ్రామస్తులు, సామాజికవేత్త డాక్టర్ బందారు శ్యామ్ కుమార్ నేతృత్వంలో... ఎమ్మెల్యే రాముకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యను సావధానంగా విని తెలుసుకున్న ఎమ్మెల్యే రాము... నీటి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రాముకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గుడివాడ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తనను కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సమస్యలపై స్పందిస్తూ భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే రాముకు ప్రజానీకం ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధితో పాటుగా, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సశక్త్ పంచాయతీ నేత్రి అభియాన్ ద్వారా మహిళా నాయకత్వానికి నూతనోత్తేజం : ఎంపీ కేశినేని



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ 'సశక్త్ పంచాయత్ నేత్రి అభియాన్'ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మహిళా ఎన్నికైన ప్రతినిధుల నాయకత్వ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రిత్వశాఖ చొరవ తీసుకుందని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి ప్రొ.ఎస్.పి.సింగ్ బఘేల్ వెల్లడించారు. లోక్‌సభలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ సశక్త్ పంచాయతీ నేత్రి అభియాన్ గురించి పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖను ప్రశ్నించగా, కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ సహాయ మంత్రి ప్రొ.ఎస్.పి.సింగ్ బఘేల్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2025 మార్చి 4న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వర్క్‌షాప్‌లో ప్రారంభమైన ఈ అభియాన్‌లో భాగంగా, 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఒక్కొక్క మహిళా పంచాయతీ నాయకురాలిని ఎంపిక చేసి అభినందించాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఇందులో భాగంగా ఒక మహిళా నాయకురాలిని నామినేట్ చేసిందని పేర్కొన్నారు. ఈ అభియాన్‌ను రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2025-26 సంవత్సరానికి పంచాయతీ ప్రతినిధుల శిక్షణ, సామర్థ్యాభివృద్ధి వంటి కార్యక్రమాల కోసం కేంద్రం మొత్తం రూ.1214.69 కోట్ల నిధులను మంజూరు చేయగా, ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.58.49 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, నాయకత్వం, కమ్యూనికేషన్, నిర్ణయ సామర్థ్యం తదితర అంశాలపై మహిళా నాయకురాళ్లకు శిక్షణ ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ సంపూర్ణ శిక్షణా మాడ్యూళ్లను రూపొందించిందని, గ్రామీణ పాలనలో సమర్థత, నాయకత్వ వికాసం వంటి అంశాలపై దృష్టి సారించనున్నాయన్నారు. అదే విధంగా, లైంగిక హింస మరియు హానికరమైన ఆచారాలపై చట్టపరమైన అవగాహన కల్పించేందుకు కేంద్రం ప్రత్యేకంగా రూపొందించిన "ప్రైమర్ ఆన్ లాస్ అడ్రెసింగ్ జెండర్ బేస్డ్ వయొలెన్స్ అండ్ హార్మ్‌ఫుల్ ప్రాక్టీసెస్" పుస్తకాన్ని విడుదల చేసిందన్నారు. దీనిని అన్ని రాష్ట్రాల పంచాయతీ శిక్షణా సంస్థలకు పంపించి శిక్షణా కార్యక్రమాల్లో అందజేస్తున్నట్లు తెలిపారు.

**గవర్నర్ అశోక్ గజపతి రాజు దంపతులకు టీడీపీ ఎంపీలు సన్మానం**

కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆయన నివాసానికి ఢిల్లీ పర్యటనలో వున్న గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, సతీమణి సునీల గజపతిరాజు మంగళవారం విచ్చేశారు. కేంద్ర మంత్రి పెమ్మసాని నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో గవర్నర్ అశోక్ గజపతి రాజు దంపతులతో పాటు టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం అశోక్ గజపతి రాజు-సునీల గజపతి రాజులను టీడీపీ ఎంపీలందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయ్ శ్రీనివాస్, కలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అతి చేరువగా వాట్సప్ గవర్నెన్స్

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమం 'వాట్సప్ గవర్నెన్స్'. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, వినతులను సులభంగా అధికారులకు చేరవేయవచ్చు మరియు వివిధ ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా పొందవచ్చు. ఈ నేపథ్యంలో, మంగళవారం నాడు గాంధీ సెంటర్ నుంచి మెయిన్ బజార్ వరకు నిర్వహించిన వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య ఆశయాలకు కట్టుబడి, పాలనను ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ ఇంటి నుంచే 161 రకాల పౌర సేవలను పొందవచ్చు. ఇది పారదర్శక, సమర్థవంతమైన పాలనకు ఒక మైలురాయి," అని అన్నారు. ర్యాలీలో ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొని, 'మన మిత్ర' పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, వాట్సాప్ గవర్నెన్స్ కోసం కేటాయించిన అధికారిక నంబర్ 9552300009 ద్వారా సేవలను ఎలా పొందాలో ప్రజలకు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల (చైతన్యరథం): పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ పెద్ద వరంగా మారిందని, అనారోగ్యంతో వైద్యం చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవనిలా పనిచేస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వ్యాఖ్యానించారు. మంగళవారం బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలంలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# సర్వేపల్లికి జాతీయ స్థాయిలో గుర్తింపు : ఎమ్మెల్యే సోమిరెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): వెంకటాచలం మండలం ఎర్రగుంట సమీపంలోని అక్షర విద్యాలయంలో సీబీఎస్ఈ క్లస్టర్ అథ్లెటిక్స్ మీట్ 2025-26 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. "ఏపీ, తెలంగాణ నుంచి 2700 మంది విద్యార్థులు, 400 మంది కోచ్‌లు ఈ పోటీలకు హాజరుకావడం ఆనందదాయకం. గతంలోనూ ఖోఖో, బాస్కెట్ బాల్ పోటీలకు అక్షర విద్యాలయం ఆతిథ్యమిచ్చింది. ఇక్కడ నిర్వహించిన పోటీల్లో రాణించిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లోనూ పాలుపంచుకున్నారు. మా పెద్దాయన ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఆయన కుమార్తె దీపా వెంకట్ సారథ్యంలో అక్షర విద్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్ ఒక బ్రాండ్ నిలుస్తున్నాయి. జాతీయ స్థాయి సంస్థలకు సర్వేపల్లి నియోజకవర్గాన్ని చిరునామాగా మార్చిన ఘనత వెంకయ్య నాయుడుదే. ఇప్పుడు మళ్లీ ఎన్.సీ.ఈ.ఆర్.టీని మన ప్రాంతానికి తెచ్చారు. రూ.900 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటు కాబోతోంది..మొదటి దశలో రూ.300 కోట్లతో పనులు ప్రారంభం కాబోతున్నాయి. స్వర్ణచతుర్భుజి పథకంలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా నెల్లూరు - చెన్నై మధ్య జాతీయ రహదారిని నిర్మింపజేసిన గొప్పతనం కూడా ఆయనదే. ఆ ప్రాజెక్టుకు కూడా మన వెంకటాచలంలోనే శ్రీకారం చుట్టారు. దీపమ్మ సారథ్యంలో నడుస్తున్న అక్షర విద్యాలయంలో చదువుకుంటున్న చిన్నారులు అదృష్టవంతులు మంచి మనసు కలిగిన వెంకయ్య నాయుడు ఆశీస్సులు విద్యార్థులందరికీ ఉంటాయని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను." అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



# చీరాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



చీరాల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మండలం సాల్మన్ సెంటర్ నందు నిర్వహించిన "సుపరిపాలనలో-తొలి అడుగు" కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. తొలుత గ్రామస్తులతో సమావేశం నిర్వహించి... ప్రజలసేవలో ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు ప్రజలకు నేరుగా అందిస్తున్న విషయంపై అవగాహన కల్పించారు. శ్రీనిధి ద్వారా నాలుగు గ్రూపులకు 19 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఆగస్టు 7 తారీఖు నుండి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామని మగ్గాలకు 200 యూనిట్లు మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, వడగ రాజా, సిద్ధిబుచ్చేశ్వరరావు, గొడుగుల గంగరాజు, ఎంపీడీవో, ఏఈ, ఏపిఎం మధు, అధికారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ లక్షణాలతో దంపతులు మృతి





బాపట్ల (చైతన్యరథం): బాపట్ల జిల్లా నగరం మండలం ఈదుపల్లిలో డెంగీ లక్షణాలతో దంపతులు మృతిచెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తుమ్మల సుబ్బారావు(40) వారం రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్నాడు. మందులు వాడినా ఎంతకీ జ్వరం తగ్గకపోవడంతో ఆదివారం ఉదయం నగరం ప్రభుత్వ వైద్యశాలకు రాగా సిబ్బంది తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు సిఫార్సు చేశారు. తెనాలి వైద్యులు సైతం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లమనడంతో అక్కడికి తీసుకెళుతున్న క్రమంలో మృతి చెందాడు. స్వగ్రామం ఈదుపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. అప్పటికే జ్వరంతో బాధపడుతున్న సుబ్బారావు భార్య మహాలక్ష్మి(32) భర్త మృతిని తట్టుకోలేక సోమవారం ఇంటి వద్ద కుప్పకూలింది. గ్రహించిన బంధువులు వెంటనే ఆమెను గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రానికి ఆమె కూడా మృతి చెందడంతో బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మహాలక్ష్మి డెంగీ లక్షణాలతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వీరికి 7, 8 సంవత్సరాల కుమార్తెలున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ గంటల వ్యవధిలో మృతి చెందడంతో బాలికలు అనాథలుగా మిగిలారు.

# విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్న టీడీపీ

**●విడలూరు బిట్ -1ఎంపీటీసీ ఎన్నిక ఏకగ్రీవం**

**●టీడీపీకి చెందిన చలమచర్ల కామేశ్వరమ్మ ఎన్నిక**



కోవూరు (చైతన్యరథం): విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీకి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది క్రితం ఎంపీటీసీ భవానమ్మ మృతితో విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీ నిర్వహించిన ఉప ఎన్నికల్లో ఓటమి తప్పదని ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థిని ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీకి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ఉపసంహరణ సమయానికి ఇండిపెండెంట్ అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించు కోవడంతో రిటర్నింగ్ అధికారులు బి.మోహన్‌రావు, సూర్యకుమారులు కామేశ్వరమ్మ ఏకగ్రీవ ఎన్నికను ధృవీకరిస్తూ డిక్లరేషన్ ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరమ్మ మాట్లాడుతూ... ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో విడవలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరమ్మకు స్థానిక టీడీపీ నాయకులు సత్యం రెడ్డి, మాతూరు శ్రీనివాసులురెడ్డి మరియు బెజవాడ గోవర్ధన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# పొణ్యంలో గౌరు చరితరెడ్డి తొలి అడుగు



పాణ్యం (చైతన్యరథం): ఓర్వకల్లు మండలం, కాల్వ గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. కూటమి ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ రక్షణ కవచం

**●రూ.49 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందుతోంది. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షగా నిలుస్తోంది. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో పేదింటికి వైద్య సహాయం నడిచి వస్తోంది. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు సుమారు రూ.5 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి పెన్నిధిగా మారింది. స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.49 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి రక్షణ కవచమని అన్నారు. రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట సంజీవనిలా మారిందని తెలిపారు. గత ప్రభుత్వంలో అనారోగ్యానికి గురైన పేదలు ప్రభుత్వాస్పత్రులకు వెళితే అక్కడ సరైన వసతులు ఉండేవి కాదని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలలను సంప్రదిస్తే అక్కడ అయ్యే ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. ఆ అప్పులు తీరాలంటే వారి తమ ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు. కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవాలని ప్రజలు మొరపెట్టుకుంటే ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. దీంతో ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి పేదల పెన్నిధిగా మారిందని తెలిపారు. పేదలకు ఏ కొంచెం అనారోగ్యం చుట్టుముటినా ధైర్యంగా ఆస్పత్రులకు వెళ్లి చిరునవ్వుతో ఆరోగ్యంగా తిరిగి వస్తున్నారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ.5 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలకు అందించామని వెల్లడించారు.

# హంద్రీనీవా నుంచి మా గ్రామానికి నీరు ఇవ్వండి

- సాగు, తాగునీరు ఇచ్చి ఆదుకోండి... ఓబుళనాయనపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి
- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్‌కు గ్రామస్తుల వినతి
- ధర్మవరం, బత్తలపల్లి మండలాల్లో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): మా గ్రామంలో మాకు, పంట పొలాలకు తాగునీరు ఇచ్చి ఆదుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం మండలం ఓబుళనాయనపల్లి, బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామంలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. శ్రీరామ్ స్వయంగా వారి సమస్యలు విని అర్జీలు స్వీకరించారు. ఓబుళనాయనిపల్లి గ్రామస్తులు ప్రత్యేకంగా శ్రీరామ్‌ని కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో చీనీ, దానిమ్మ, మామిడి, వేరుశనగ పంటలు ఎక్కువగా పండిస్తున్నారన్నారు. దాదాపు 450 బోరు బావులు ఉన్నాయని... అయితే చాలాసార్లు నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంటున్నారు. అందుకే మా గ్రామానికి హంద్రీనీవా ద్వారా నీరు వచ్చే అవకాశం ఉందని.. ఆ సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకం వాటర్ ప్లాంట్ 4కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉందని.. అక్కడి నుంచి తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేస్తే గ్రామానికి నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉంటుందన్నారు. అలాగే మా గ్రామానికి ఇప్పటివరకు స్మశాన వాటిక లేదని.. దయచేసి మీరైనా ఆ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు శ్రీరామ్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే ఓబుళనాయునిపల్లి గ్రామంతో పాటు ఎర్రాయపల్లిలో పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులపై వేగంగా పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తామన్నారు. హంద్రీనీవా పథకంకి సంబంధించి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు తెలియజేస్తామని.. కచ్చితంగా గ్రామంలో పంటలు కాపాడే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయని.. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాల మీద... సంబంధిత మంత్రులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# బుక్కపట్నం చెరువు ముంపు రైతులను ఆదుకోండి

- ముఖ్యమంత్రికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె వినతి... స్పందించిన అధికారులు



పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువు ముంపుకు గురై భూములు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా లేఖ ద్వారా విన్నవించారు. గత జులై 9న ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి ముంపు రైతులకు ఆదుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి తన కార్యాలయ ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ద్వారా రాష్ట్ర రెవిన్యూ భూ పరిపాలక ప్రత్యేక కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. బుక్కపట్నం చెరువు కింద నీటిముంపుకు గురై భూములు కోల్పోతున్న రైతులకు నిర్దేశించిన కాలంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని బుక్కపట్నం చెరువులో హంద్రీనీవా కాలువ ద్వారా 0.77 టీఎంసీ నీరును కృష్ణా జలాలతో నింపడంతో ఆ చెరువు కింద ఏడాదికి 3 పంటలు సాగు చేసుకొని జీవనాధారం పొందుతున్న పలువురు రైతులు పక్కాపట్టా భూములు మునిగిపోయి, వారి జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది. రైతులకు ప్రభుత్వం తగినపరిహారం అందించి. పునరావాసం, మానసిక, సామాజిక భద్రతా సహాయాన్ని వెంటనే కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వినతిపత్రం ద్వారా విన్నవించారు. సదరు లేఖను పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు సదరు అర్జీని భూ పరిపాలన ముఖ్య కార్యదర్శికి అందించి వీటిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖను కోరినట్లు అందుకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి వెల్లడించారు.

# రాఘువేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలకు రావాలి

మంత్రాలయం (చైతన్యరథం): కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఈనెల 8 నుంచి 14 వరకు రాఘవేంద్ర స్వామి సప్తరాత్రోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ మఠం అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. మంగళవారం తెల్లవారుజామున సీఎం నివాసంలో రాఘవేంద్ర స్వామి మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, సూపరింటెండెంట్ అనంతపురాణిక్‌లు చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందజేశారు.

# "చంద్రన్నా సుఖీభవ..."అంటూ కదంతొక్కిన రైతన్న

- మడకశిరలో 500 ట్రాక్టర్లతో రైతు కృతజ్ఞత ర్యాలీ...
- కృతజ్ఞత ర్యాలీలో ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



మడకశిర (చైతన్యరథం): రైతన్నలు చంద్రన్నా... సుఖీభవ అంటూ కదం తొక్కారు. 500 ట్రాక్టర్లతో మడకశిర పట్టణంలో భారీ ఎత్తున కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. 2024 ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, రైతుల ఖాతాల్లో అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా మొదటి విడతగా రూ.7వేలు రంచనుగా జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తిల ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని మెట్టుబండ ఆంజనేయస్వామి దేవస్థానం క్రాస్ వద్ద నుండి పావగడ రోడ్డులోని శివాలయం వరకు నేడు రైతుల కృతజ్ఞత ర్యాలీతో మడకశిర పట్టణం దద్దరిల్లింది. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక చొరవకు రైతులు తమదైన శైలిలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేయడంతో మడకశిర పట్టణంలో నేడు పండుగ జాతర వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మీడియాతో మాట్లాడుతూ.....

మడకశిర నియోజకవర్గంలో రైతులు పండుగ వాతావరణంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు దగాపడ్డారు. మద్ధతు ధర ఇవ్వలేదు, రైతులను ఆదుకోలేదు, ధరల స్థిరీకరణ నిధి రూ.3వేల కోట్ల ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేసి రైతు ద్రోహి ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం నిలిచింది. చంద్రబాబుగారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖరీఫ్ ధాన్యం మద్దతు ధర కల్పిస్తూ దాదాపు 64లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి 24గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత చంద్రబాబుగారిది. ఆక్వా, వరి, అరటి, మామిడి రైతులు ఇలా అన్ని వర్గాల రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. సూపర్ సిక్స్ పథకాలపై హేళన, అపహాస్యం చేసిన వైసీపీ నేతలు నేడు ముక్కుమీద వేలు వేసుకునే పరిస్థితిని కల్పించిన ఘనత చంద్రబాబుది. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆగష్టు 15న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగష్టు నెలలో టీడీపీకి సంక్షోభం ఉందని గతంలో చాలా విమర్శలు ఉండ్తేవి...కానీ నేడు చంద్రబాబుగారు ఈ ఆగష్టు నెలను సంక్షేమంగా మార్చేశారు. ఈ నెలలో 1లక్ష మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేశారు. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, త్వరలోనే ఆటో డ్రైవర్లకు శుభవార్త వంటి పథకాలతో రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్ గా మలిచిన ఘనత చంద్రబాబుగారిది. రైతుల ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ట్రాక్టర్ మీద చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో ఏమేమి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశారో వాటి వివరాలన్నింటినీ కటౌట్లుగా వేసి అంకెలు, సంఖ్యలు వేసి ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించాం. వీటిలో పోలవరం, అమరావతి, సోలార్ ప్రాజెక్టులు, కంపెనీలు, విమానాశ్రయాలు, పోర్టులు, జాతీయ రహదారులు, మత్స్యకారులకు అందించిన సంక్షేమం కింద ఎంత కేటాయించాం, ఎంత ఖర్చు చేశాం అని ప్రతి వివరాలతో ప్రజలకు అవగాహన కల్పించాం.

గత ఐదేళ్లలో ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారు. వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. స్కీముల పేరుతో స్కాములు చేశారు. కానీ నేడు చంద్రబాబుగారు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పండుగ వాతావరణంలో ఈ యేడాది కాలంలో రూ.15కోట్లు నుండి రూ.25కోట్ల విలువ చేసే సీసీరోడ్లు నిర్మించాం. విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు. మూడురెట్లు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందించింది. పోలవరం నిర్మాణం, అమరావతి నిర్మాణంతో దూసుకున్న పోతున్న ఆంధ్రప్రదేశ్ నేడు నభూతో నభవిష్యతిః అనే విధంగా చంద్రబాబుగారి సారథ్యంలో అభివృద్ధి చెందుతోంది అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ చైర్మన్ మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు , కౌన్సిలర్లు, సర్పంచులు మాజీ సర్పంచులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున అన్నదాతలు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ అభ్యర్థిగా మారెడ్డిలతా ఎన్నికల ప్రచారం



పులివెందుల (చైతన్యరథం): నియోజకవర్గంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి తరపున జడ్పీటీసీ అభ్యర్థిగా మారెడ్డి లతా గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నుండి పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్డీఏ కూటమి పాలనలోనే ప్రజల అవసరాలను తీర్చే అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మారెడ్డి లతా గెలిస్తే, గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా పనిచేస్తారని ప్రజలకు తెలియజేశారు. ప్రజల్లో మార్పు పట్ల నమ్మకం పెరుగుతోందని ఇది స్పష్టంగా చూపిస్తోంది. పార్టీలో చేరిన వారిని స్వాగతించాం. ప్రచార కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జ్ భూపేష్, పులివెందుల ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు.

# టీడీపీలో చేరినందుకు బెదిరింపులా?

పులివెందుల (చైతన్యరథం): తనను నరికి చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని, తనకు ప్రాణహాని ఉందని ఇటీవల వైకాపా నుంచి తెదేపాలో చేరిన పులివెందుల మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ పొలిట్‌బ్యూర్ సభ్యుడు శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవితో కలిసి పులివెందులలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వివేకా హత్య కేసులో నిందితులైన వైఎస్. భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్రెడ్డి ఫోన్లో బెదిరింపులకు దిగినట్లు, తమతో మాట్లాడటానికి కర్నూలుకు రావాలంటూ హెచ్చరించినట్లు తెలిపారు. వైసీపీలో అవమానాలు, వేధింపులు భరించలేక, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై మూడు రోజుల క్రితం టీడీపీలో చేరానన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా ఎంపీ అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్రెడ్డి, ఎంపీ పీఏ రాఘవరెడ్డి బెదిరింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఫోన్లో ఇష్టానుసారం బూతులు తిట్టారని, చంపేస్తామంటూ హెచ్చరించారని తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని మీడియా ఎదుట విలపించారు. తనకు ఫోన్ చేసినట్లు నంబర్ల చిట్టాను బాధితుడు విలేకరులకు చూపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదల బీభత్సం

## నలుగురు మృతి, 50 మంది గల్లంతు - కొట్టుకుపోయిన పలు భవనాలు



డెహ్రాడూన్: భీకరగాలులతో కూడిన భారీ వర్షాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రం చిగురుటాకులా వణుకుతోంది. పలు ప్రాంతాల్లో భారీగా కొండ చరియలు విరిగిపడుతున్నాయి. మంగళవారం ఉత్తర కాశీ సమీపంలోని ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. మెరుపు వరదలతో ధరాలీ గ్రామం కొట్టుకుపోయింది. సముద్రం విరుచుకుపడినట్టుగా మేఘాలు వర్షించడంతో నీరు, మట్టి కలిసి భారీ ఎత్తున వరద ధరాలీని కప్పేసింది. గంగోత్రికి వెళ్లే దారిలో ధరాలీ గ్రామం ఉండగా, వరదల తాకిడికి పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. మరికొన్ని కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హొటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై సమాచారం అందుకోగానే జిల్లా అధికారులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు.

మరోవైపు గంగోత్రికి వెళ్లే మార్గం భారీ వరదల కారణంగా కొట్టుపోయింది. దీంతో ఆ ప్రాంతంతో రవాణా సంబంధాలు తెగిపోయాయి. అదీకాక పర్వత ప్రాంతాలపై కురిసిన భారీ వర్షం వరదగా మారి.. జనవాసాలను ముంచెత్తింది. దీంతో పలు ఇళ్లు.. ఆ ప్రవాహా దాటికి కొట్టుకుని పోగా.. భారీ వృక్షాలు సైతం నెలకూలాయి. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన భీఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌ఆర్‌ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు సమాచారం.

ఘటనపై సీఎం ధామి దిగ్భ్రాంతి.. కేంద్రమంత్రి అమిత్ షా ఆరా

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌ఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు సీఎం ధామికి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

**ఆదుకుంటాం: ప్రధాని**

మెరుపు వరదలకు ధరాలీ గ్రామం అతలాకుతులం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ధరాలీ బాధితుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నామని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పుష్కర్ థామితో మాట్లాడానని, పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయక కార్యక్రమాలు జరుగుతున్నాయని, కేంద్రం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలను కాపాండేందుకు కేంద్ర బృందాలు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు.



**పొరుగునున్న హిమాచల్‌ప్రదేశ్‌లో..**

అలాగే పొరుగునున్న హిమాచల్ ప్రదేశ్‌లో సైతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో 310 రహదారులతోపాటు పలు జాతీయ రహదారులను మూసివేశారు. దీంతో రహదారులపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్‌ప్రదేశ్‌లో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ వర్షకాలంలో హిమాచల్ ప్రదేశ్‌లో 103 మంది మరణించారు. అలాగే 36 మంది గల్లంతయ్యారని అధికారికంగా ప్రభుత్వం గణాంకాలను వెల్లడించింది.

## ఉక్రెయిన్ అధ్యక్షుడి సతీమణి విమానం భారత్‌లో ల్యాండింగ్



జైపూర్: ఉక్రెయిన్-రష్యా యుద్ధం కొనసాగుతోన్నవేళ ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీ సతీమణి ఒలెనా జెలెన్ స్కీ ప్రయాణిస్తున్న విమానం ఉన్నట్టుండి భారత్‌లో ల్యాండ్ అయ్యింది. జపాన్ పర్యటనకు. వెళ్తుండగా ఆమె విమానం రాజస్థాన్‌లోని జైపూర్లో దిగింది. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ఒలెనా జెలెన్ స్కీ, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంఁడ్రీ సిబిహా, ఇతర సీనియర్ అధికారులు టోక్యో పర్యటనకు బయల్దేరగా మార్గమధ్యంలో వీరి విమానం ఇంధనం నింపుకోవడం కోసం జైపూర్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయినట్లు విదేశీ మంత్రిత్వశాఖ అధికారులు వెల్లడించారు. ఇందుకోసం ఉక్రెయిన్ అధికారులు ముందస్తు అనుమతి కూడా తీసుకున్నట్లు తెలిపారు.

ఆదివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ఒలెనా విమానం జైపూర్‌లో దిగిటంతో భారత విదేశాంగశాఖ ఆదేశాల మేరకు.. పౌర విమానయాన భద్రతా సంస్థ ఉక్రెయిన్ ప్రతినిధులకు తగిన భద్రతా సౌకర్యాలు కల్పించింది. ప్రొటోకాల్ ప్రకారం వారికి ఎలాంటి ఇమిగ్రేషన్ తనిఖీలు చేయలేదని, ఇంధనం నింపే సమయంలో ఒలెనా సహా మిగతా ప్రతినిధులంతా వీఐపీ ఏరియాలో వెయిట్ చేశారని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఆ సమయంలో భారత్‌లోని ఉక్రెయిన్ దౌత్య కార్యాలయ అధికారులతో ఆమె సమావేశమైనట్లు తెలిపారు. అనంతరం ఉదయం 8.15 గంటల సమయంలో వారి విమానం టోక్యోకు బయలుదేరినట్లు పేర్కొన్నారు. మూడు సంవత్సరాలుగా యుద్ధం చేస్తున్న రష్యాను నిలువరించటంతో పాటు, ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి సాయం కోరేందుకు అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రతినిధిగా ఆమె జపాన్ బయలుదేరారు.

## కేంద్ర హోంమంత్రిగా అత్యధిక కాలం..అమిత్ షా రికార్డు

న్యూఢిల్లీ: భారతదేశ రాజకీయ చరిత్రలో కేంద్ర హెూం మంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. 2019 మే 31న కేంద్ర హెూం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అమిత్ షా, ఆరు సంవత్సరాల 64 రోజులకు పైగా ఈ పదవిలో కొనసాగుతూ, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ (1998-2004) రికార్డును అధిగమించారు. ప్రధాని నరేంద్ర మోదీకి సన్నిహిత సహచరుడిగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక వ్యూహకర్తగా అమిత్ షా పేరుగాంచారు.

గుజరాత్‌లో హెూం మంత్రిగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా తన నాయకత్వ నైపుణ్యాన్ని చాటుకున్న అమిత్ షా, 2019లో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హెూం మంత్రిగా కొనసాగుతున్నారు. అమిత్ షా హయాంలో ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం నిర్మూలనకు కఠిన చర్యలు, అంతర్గత భద్రత బలోపేతం వంటి కీలక నిర్ణయాలు ఆయన హయాంలోనే తీసుకున్నారు. మణిపూర్‌లో జాతుల ఘర్షణల సమయంలో రాష్ట్రపతి పాలన విధించడం వంటి సందర్భాల్లోనూ అమిత్ షా నిర్ణయాత్మక పాత్ర పోషించారు.

ఇక, అమిత్ షా రాజకీయ ప్రస్థానం 14 ఏళ్ళ వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరడంతో ప్రారంభమై, గుజరాత్ రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగింది. 2019లో గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన అమిత్ షా, కేంద్ర సహకార శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ రికార్డుతో అమిత్ షా భారత రాజకీయాల్లో తన ప్రత్యేక స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.



దేశ అంతర్గత భద్రత, రాజకీయ స్థిరత్వంలో కీలక పాత్ర పోషిస్తూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

## అసోంలో మున్నాభాయ్ ఎంబీబీఎస్

**- ఆపరేషన్‌కు సిద్ధమవుతుండగా అరెస్ట్**



గువాహటి: పవిత్రమైన వైద్యవృత్తికి కళంకం తెచ్చిన నకిలీ డాక్టర్ ఉదంతమిది. 'మున్నాభాయ్ ఎంబీబీఎస్' సినిమాలో సంజయ్ దత్ తరహాలో డాక్టర్ అవతారమెత్తిన ఈ మోసగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఆ సినిమాలో సంజయ్ దత్ మందుల జోలికి వెళ్లకుండా మానవత్వం, ప్రేమతో రోగులకు సాంత్వన కలిగించేందుకు ప్రయత్నిస్తాడు. కానీ, ఈ డాక్టర్ మాత్రం మిడిమిడి జ్ఞానంతో 50కి పైగా సర్జరీలు చేసి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు. అసలు విషయం బయటపడటంతో అతడిని అసోంలోని సిల్‌చార్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

అసోంలోని శ్రీభూమి ప్రాంతానికి చెందిన పులోక్ మలాకర్ ఎంబీబీఎస్ చేయకుండానే నకిలీ సర్టిఫికెట్లు సంపాదించి డాక్టర్ అవతారమెత్తాడు. గత కొంత కాలంగా సిల్చార్‌లోని రెండు ప్రైవేటు ఆస్పత్రుల్లో గైనకాలజిస్టుగా పని చేస్తూ... 50కి పైగా సర్జరీలు చేశాడు. అయితే, అతడి వైద్య విధానం, రోగులతో అతడు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానం వచ్చిన కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. అతడి సర్టిఫికెట్లన్నీ నకిలీవిగా గుర్తించారు. డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో.. దొంగ సర్టిఫికెట్లతో డాక్టర్‌గా చెలామణి అవుతున్నాడని, గత పదేళ్లుగా ఈ వ్యవహారం సాగుతోందని నిర్ధారించారు.

సిల్చార్‌లోని ఆస్పత్రిలో మలాకర్ సర్జరీకి సిద్ధం అవుతున్న సమయంలో పక్కా ప్రణాళిక ప్రకారం అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. సోమవారం జరిగిన ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. అసోంలో నకిలీ డాక్టర్ల ఆరాచకాలను అరికట్టేందుకు అక్కడి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు మొదలు పెట్టింది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో నకిలీ వైద్యులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర పోలీసులతో కలిసి ఈ బృందం పని చేస్తోంది.

## కశ్మీర్‌లో ఆపరేషన్ నాగ్ని

**భారీగా ఆయుధాలు స్వాధీనం**




శ్రీనగర్: జమ్మూకశ్మీర్ లోని కుప్వారాలో భద్రతా దళాలు కీలకమైన కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించా యి. 'ఆపరేషన్ నాగ్ని' పేరుతో సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసు లు, బీఎస్‌ఎఫ్ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఉగ్రస్థావరాన్ని గుర్తించి పెద్దఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. కలరూస్ ప్రాంతంలో మూడురోజులుగా ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చినార్ కోర్ విభాగం మంగళవారం తెలిపింది. ఉగ్రవాద స్థావరంలో ఒక తుపాకీ, రెండు మ్యాగ్‌జైన్‌లు, 12 గ్రనేడ్లు, ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. 370వ అధికరణ రద్దయి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ జరిపిన ఆపరేషన్‌లో ఈ భారీ డంప్ దొరికినట్టు చెప్పారు. దక్షిణ కశ్మీర్‌లో కుల్గాం జిల్లాలో ఐదురోజులుగా అఖల్ దేవసర్‌లో బలగాలు ప్రత్యేకమైన ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో ఇంతవరకూ ఒక ఉగ్రవాదిని బలగాలు మట్టుబెట్టాయి. ఇటీవల 'ఆపరేషన్ మహదేవ్'లో పహల్గాం ఉగ్రవాదులు ముగ్గురిని భద్రతా బలగాలు మట్టుబెట్టగా, జూలై 30న ఆపరేషన్ శివశక్తిలో ఇద్దరు చొరబాటుదారులను భద్రతా బలగాలు హతమార్చాయి.

## రష్యాతోనే కాదు, పాక్ చైనా కిరాయి సైన్యంతోనూ పోరాడుతున్నాం

**-ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలు**



రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతోన్న యుద్ధం నేపథ్యంలో.. ఉక్రెయిన్ కీలక ఆరోపణలు చేసింది. ఉక్రెయిన్ దళాలు మాస్కో సైనికులతోపాటు పాకిస్థాన్, చైనాకు చెందిన కిరాయి సైనికులతోనూ పోరాడాల్సి వస్తుందని అధ్యక్షుడు జెలెన్ స్కీ వ్యాఖ్యానించారు. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్టు జెలెన్‌స్కీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్టు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్లకు ప్రత్యక్ష నిధులపైనా చర్చించినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్, పాకిస్థాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాలనుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్టు తమ దళాలు గుర్తించాయన్నారు. దీనికి తమ ప్రతిస్పందన గట్టిగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

జెలెన్‌స్కీ ఆరోపణలను పాక్ తీవ్రంగా ఖండించింది. జెలెన్‌స్కీవి నిరాధారమైన ఆరోపణలని ఓ ప్రకటనలో పేర్కొంది. వీటిపై తగిన ఆధారాలు చూపించేందుకు కీవ్ అధికారులు ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపింది. ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో మాస్కో తరపున చైనా పౌరులు పాల్గొం టున్నారని గతంలో జెలెన్‌స్కీ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే, వీటిని బీజింగ్ అప్పుడే ఖండించింది. మరోవైపు.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఉత్తరకొరియా పూర్తిమద్దతు ప్రకటించింది. అందులోభాగంగా భారీ సంఖ్యలో సంప్రదాయ ఆయుధాలను, 10-12వేల మంది వరకు బలగాలను పంపిందని పాశ్చాత్య మీడియా గతంలో వెల్లడించింది.

# భారత్‌పై మీ పెత్తనమేంటి?

**వాణిజ్య భాగస్వాముల ఎంపిక మా హక్కు - భారత్‌పై అమెరికా వైఖరిని ఖండించిన క్రెమ్లిన్**



పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యానుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తే భారత్‌పై సుంకాలను పెంచుతామని బెదిరించినందుకు ట్రంప్‌పై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ తీవ్రస్థాయిలో మండిపడింది. భారతదేశంపై అమెరికా అక్రమ వాణిజ్య ఒత్తిడిని కలిగిస్తోందని విమర్శించింది. సార్వభౌమ దేశాలకు తమ వాణిజ్య భాగస్వాములను సొంతంగా ఎంచుకునే హక్కు ఉంటుందని అగ్రరాజ్యానికి స్పష్టం చేసింది. భారత్‌పై ట్రంప్ చేస్తున్న బెదిరింపులు అసమర్థమైనవని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ విమర్శించారు. "ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోకపోవడంతో మాతో వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలని అగ్రరాజ్యం ఇతర దేశాలను బెదిరించడం మేం గమనిస్తూనే ఉన్నాం. అటువంటి బెదిరింపులను చట్టబద్ధమైనవిగా పరిగణించం. ఎందుకంటే సార్వభౌమ దేశాలు వాణిజ్య, ఆర్థిక సహకారం కోసం సొంతంగా తమ వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కును కలిగి ఉంటాయని మేం విశ్వసిస్తున్నాం. అందుకు విరుద్ధంగా అమెరికా ఇలాంటి బెదిరింపులకు పాల్పడడం సరైన చర్య కాదు" అని దిమిత్రీ పెస్కోవ్ అన్నారు.

రష్యా యుద్ధంలో ఎంతమంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని.. అందువల్ల ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన మాటలపై ఇప్పటికే రష్యా స్పందిస్తూ.. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా జీర్ణించుకోలేకపోతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని పాటిస్తోందని తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకొస్తోందని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. గ్లోబల్ సౌత్‌లోని రష్యా భాగస్వాముల విషయంలో ట్రంప్ సుంకాల విధానంపై మాట్లాడుతూ.. సంబంధిత దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణగా, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నంగా పేర్కొన్నారు.



## కాలిఫోర్నియాలో కార్చిచ్చు

**- భారీగా ఎగసిపడుతున్న మంటలు**

**- నియంత్రణకు అనుకూలించని వాతావరణం**

అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో భారీ కార్చిచ్చు సంభవించింది. గత శుక్రవారం మొదలైన కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. ఈక్రమంలో గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 'గిఫోర్డ్'గా పేర్కొనే ఈ కార్చిచ్చు ప్రస్తుతం 65వేల ఎకరాలకుపైగా విస్తరించింది. భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. లాస్ ఏంజెలెస్, వెంచురా, కార్నవంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసితులతోపాటు పొరుగునున్న లాస్ వెగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గాలినాణ్యత క్షీణిస్తుండటంతో పలు సూచనలు జారీ చేశారు. ప్రభావం ఎక్కువగా ఉండే సమీప ప్రాంతాల్లోని వారిని తరలిస్తున్నారు. మరోవైపు... మంటలను అదుపు చేసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటికి 3శాతం మాత్రమే అదుపులోకి తీసుకురాగలిగామని అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితుల కారణంగా అడ్డంకులు తప్పడం లేదన్నారు.

మంటల నేపథ్యంలో చుట్టుపక్కల రహదారులను అధికారులు మూసేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది తలెత్తింది. ఈ కార్చిచ్చు కారణంగా ముగ్గురు గాయపడ్డారు. వారికి అధికారులు వైద్య సేవలు అందించారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రత్యేక విమానంలో తరలించారు. ఇంకొన్ని రోజుల్లో వాతావరణం మరింత వేడి ఎక్కువవనున్న నేపథ్యంలో పరిస్థితులు మరింత తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

## వాషింగ్టన్‌కు మాస్కో ఝలక్

**- ఐఎన్‌ఎఫ్ ట్రీటీనుంచి బయటికొస్తున్నట్టు ప్రకటన**

**- ట్రంప్ దూకుడుతో ఐరోపా దేశాలకు ప్రాణసంకటం**




అమెరికాకు రష్యా షాకిచ్చింది. రష్యాను బెదిరించేందుకు సమీప సముద్ర జలాల్లో జలాంతర్గాములను అమెరికా మోహరిస్తే.. అమెరికాతోవున్న ఐఎన్‌ఎఫ్ ట్రీటీనుంచి బయటికొస్తున్నట్టు ప్రకటించి పెద్ద ఝలక్కే ఇచ్చింది. రష్యాను బెదిరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న తొందరపాటు నిర్ణయం ఐరోపా దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. మధ్యశ్రేణి క్షిపణులను మోహరించకుండా మాస్కో-వాషింగ్టన్ల మధ్య ఉన్న ఐఎన్‌ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ఫోర్స్ ట్రీటీ) ఒప్పందాన్ని ఇక ఏమాత్రం అనుసరించబోమని రష్యా ప్రకటించింది. పశ్చిమదేశాలు తమ జాతీయ భద్రతకు నేరుగా ముప్పును సృష్టించాయని ఆరోపించింది. ఈక్రమంలో ఒప్పందాన్ని అనుసరించే పరిస్థితులు లేవని తేల్చిచెప్పింది. ఈమేరకు రష్యా విదేశాంగశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. తాము కొన్నిరకాల క్షిపణులను మోహరించకుండా విధించుకొన్న ఆంక్షలను ఇక పాటించబోమంది. అమెరికా దళాలు ఫిలిప్పీన్స్‌లో టైఫూన్ క్షిపణి లాంచర్లను మోహరించడం, ఆస్ట్రేలియా సమీపంలోని టలిస్మాన్ సాబ్రె డ్రిల్స్‌లో క్షిపణులను పరీక్షించడమే ఇందుకు కారణమని వెల్లడించింది. మరోవైపు ట్రంప్ చర్యలు కూడా దీనికి ఆజ్యం పోశాయి. ఇటీవలే రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వెదేవ్ ప్రకటనకు స్పందనగా.. రెండు ఒహైయో శ్రేణి అణు జలాంతర్గాములను మోహరించేలా ఆదేశాలు జారీ చేశారు.

1987లో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్, రష్యా అధినేత మిఖాయిల్ గోర్బచేవ్ ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ఫోర్స్ ట్రీటీపై సంతకాలు చేశారు. దీనిప్రకారం భూ ఉపరితలంపై నుంచి ప్రయోగించే మధ్యశ్రేణి రేంజి క్షిపణుల మోహరింపును నిషేధించారు. 500 కిలోమీటర్లనుంచి 5,500 కిలోమీటర్ల మధ్యలోవి ఈ ఒప్పంద పరిధిలోకి వస్తాయి. అప్పట్లో ఐఎన్‌ఎఫ్ ట్రీటీ కారణంగా సోవియట్ అమెరికాలకు చెందిన దాదాపు 2,692 క్షిపణలను ధ్వంసం చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ప్రచ్ఛన్న యుద్ధాన్ని మలుపుతిప్పిన సంధిగా భావిస్తారు. వాస్తవానికి ఈ ఇంటర్మీడియట్ రేంజి క్షిపణుల మోహరింపుతో అమెరికా మిత్రులైన ఐరోపా దేశాలకే ప్రధాన ముప్పు.

2019లో ట్రంప్ ఈ ఒప్పందం నుంచి అమెరికాను బయటకు లాగేశారు. రష్యా సుదీర్ఘకాలంగా దీనిని ఉల్లంఘిస్తోందని ఆయన నాడు ఆరోపించారు. 9ఎం729 లేదా ఎస్ఎస్‌సీ-8 క్షిపణులను మోహరించిందని పేర్కొన్నారు. దీనిని నాడు మాస్కో తిరస్కరించింది. ఇప్పుడు ట్రంప్ అణు జలాంతర్గాముల మోహరింపు ఆదేశాలు వెలువడిన మూడు రోజులకు రష్యా కూడా ఈ ఒప్పందం నుంచి బయటకు వచ్చేస్తామని ప్రకటించింది.

## వీసాలపై బాండ్ బాంబు!

**- 15వేల డాలర్లు కట్టాల్సిందేనంటున్న అమెరికా**

**- 12 నెలల పైలెట్ ప్రాజెక్టుగా కొత్త నిబంధన**




వీసా ఆశావహుల నెత్తిన అమెరికా మరో బాంబు పేల్చేందుకు సిద్ధమైంది. బిజినెస్, టూరిస్ట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు షూరిటీ కింద 15 వేల డాలర్ల వరకు బాండ్ చెల్లించాలని అగ్రరాజ్య విదేశాంగశాఖ ప్రతిపాదనలు చేసింది. ఈమేరకు ఫెడరల్ రిజిస్ట్రీలో మంగళవారం (స్థానిక కాలమానం ప్రకారం) నోటీసులు పబ్లిష్ చేయనుంది. 12 నెలల పైలట్ ప్రోగ్రామ్ కింద ఈ కొత్త నిబంధన తీసుకురానున్నట్టు విదేశాంగ శాఖ తెలిపింది. బీ-1 (బిజినెస్), బీ-2 (టూరిస్ట్) వీసాలపై ఈ నిబంధనను తీసుకురానున్నారు. ఫెడరల్ రిజిస్ట్రీలో అధికారి నోటీసు పెట్టిన 15 రోజుల్లోపు ఈ పైలట్ ప్రోగ్రామ్ అమల్లోకి రానుంది. దీని ప్రకారం.. బిజినెస్, పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు అమెరికా ప్రవేశం పొందాలంటే కనీసం 5వేలు, 10వేలు, లేదా 15వేల డాలర్ల సెక్యూరిటీ బాండ్లను సమర్పించాల్సి ఉంటుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ సదరు వీసాదారులు నిబంధనలకు అనుగుణంగా నడుచుకొని.. గడువు పూర్తయిన తర్వాత దేశం వీడితే ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు. అలాకాకుండా.. చట్టవిరుద్ధంగా వ్యవహరించినా.. వీసా గడువు ముగిశాక కూడా అగ్రరాజ్యంలోనే ఉన్నా ఎలాంటి రీఫండూ దక్కదు. అయితే, ఈ బాండ్ నిబంధన అన్ని దేశాల ప్రజలకు ఉండదట. షూరిటీ వర్తించే దేశాల జాబితాను అమెరికా విదేశాంగ శాఖ త్వరలోనే ప్రకటించనుంది. 90 రోజుల బిజినెస్, పర్యాటక ప్రయాణాల కోసం తీసుకొచ్చిన వీసా వేవర్ ప్రోగ్రాంలో ఉన్న దేశాలకు ఈ బాండ్ వర్తించబోదని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ ప్రోగ్రాంలో మొత్తం 42 దేశాలున్నాయి. అందులో మెజార్టీ ఐరోపా దేశాలు కాగా.. ఆసియా, మధ్యప్రాచ్యం నుంచి కొన్ని దేశాలున్నాయి. అంతేకాదు.. వీసా దరఖాస్తుదారు ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కూడా ఒక్కోసారి బాండ్ల నుంచి మినహాయింపు కల్పించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

వీసా గడువు తీరినా కొంతమంది దేశం విడిచి వెళ్లడం లేదని, వారివల్ల దేశ భద్రతకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు తీసుకొస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగం చెబుతోంది. గతంలో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఈ తరహా పైలట్ ప్రాజెక్టును తీసుకొచ్చారు. 2020 నవంబరులో వీసాలకు బాండ్ల నిబంధనను ప్రకటించారు. అయితే, కొవిడ్ మహమ్మారి కారణంగా అప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రయాణాలు నిలిచిపోవడంతో ఈ నిబంధన పూర్తిస్థాయిలో అమలుకాలేదు.

## ఆహారం కోసం తొక్కిసలాట

**-పలువురు పాలస్తీనియన్ల మృతి**

ఆహార పంపిణీ కేంద్రాలవైపు, ఆకాశంనుంచి జారవిడిచిన ఆహార పొట్లాల వైపు ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులు పరుగులు తీస్తుండగా జరిగిన తొక్కిసలాటలో సోమవారం పలువురు పాలస్తీనీయులు మరణించారని ప్రత్యక్ష సాక్షులు, ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. గడచిన 22 నెలలుగా ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దిగ్బంధనం కారణంగా గాజాలో తీవ్ర క్షామ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో సురక్షిత ఆహార పంపిణీ పెనుసవాలుగా మారింది. గాజాలో ఇజ్రాయెల్ ఆధీనంలో ఉన్న జికిం క్రాసింగ్ ప్రాంతంలో అన్నార్తుల మధ్య ఆహారం కోసం సాగిన హోరాహోరీలో 16మంది మరణించారని షిఫా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మరణాలకు దారితీసిన కచ్చితమైన కారణాలేమిటన్నది వెంటనే తెలియలేదు. ఇజ్రాయెల్ గాజా ప్రాంతంలోకి తగినంత ఆహారం ప్రవేశించకుండా నిరోధిస్తోందని సహాయక సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ బలగాలు జరిపిన కాల్పుల్లో వందలాది మంది పాలస్తీనీయులు మరణించిన సంగతి తెలిసిందే.



ఆహారం కోసం పరుగులు తీస్తున్న పాలస్తీనియన్లు

# దిగ్గజ క్రికెటర్లు లేకుండానే ట్రోఫీ ప్రెజెంటేషన్

## - ఈసీబీ తీరుపై విమర్శలు



జీవించి ఉన్న క్రికెటర్ల పేర్లతో ట్రోఫీని అందజేస్తుంటే వారిని పిలిచి..వారిని గౌరవించటం ఆనవాయితీ. కానీ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఆ సంప్రదాయాన్ని మరిచిపోయినట్లు కనిపిస్తోంది. ఇంగ్లాండ్-భారత్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ సమంగా ముగిసింది. తొలి టెస్టు, మూడో టెస్టును ఇంగ్లాండ్ గెలవగా.. రెండో టెస్టుతోపాటు చివరి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. మాంచెస్టర్ లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్ ముగిసిన అనంతరం ఓవల్ వేదికగా ట్రోఫీని ఇరుజట్ల సారథులకు అందించారు. అయితే ట్రోఫీకి అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీ అని అని పేరు పెట్టి ఆ ఇద్దరు దిగ్గజాలు లేకుండానే ప్రెజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చ మొదలైంది. ఎందుకు వారిద్దరూ హాజరుకాలేదనే ప్రశ్నలు తలెత్తాయి. తొలుత ఈ టెస్టు సిరీస్ పటౌడీ ట్రోఫీగా ఉండేది. కానీ, ఈసారి అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీగా నామకరణం చేశారు. పేరు మార్పు సమయంలో పెద్ద వివాదమే రేగింది. అప్పుడు చాలా విమర్శలూ వచ్చాయి. స్వయంగా సచిన్ టెండూల్కర్ కూడా స్పందించాడు. ట్రోఫీ ఆవిష్కరణ సమయంలో మాజీ క్రికెటర్లు మాత్రమే హాజరయ్యారు. పటౌడీ ఫ్యామిలీ రాలేదు. అయితే, పటౌడీ పేరిట విన్నర్స్‌కు మెడల్ అందిస్తామని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఆ సమయంలో తెలిపింది. ఇప్పుడు ట్రోఫీ ప్రెజెంటేషన్ సమయంలో పటౌడీ కుటుంబసభ్యులతోపాటు అండర్సన్, సచిన్ కూడా లేకపోవడం గమనార్హం. వారిని గౌరవించడంలో ఈసీబీ విఫలమైందనే విమర్శలు వచ్చాయి. అయితే ఇప్పటివరకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మాత్రం దీనిపై స్పందించలేదు.

# ఆ పదాన్ని క్రికెట్ డిక్షనరీనుంచి తీసేయాలి

## - వర్క్‌లోడ్‌పై గవాస్కర్ వ్యాఖ్య



టెస్టు క్రికెట్లో 'పనిభారం'పై ఎక్కువగా చర్చ జరుగుతున్న సమయంలో భారత పేసర్ మహ్మద్ సిరాజ్ ఆ అపోహను తొలగించాడని క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పష్టం చేశాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో వరుసగా ఐదు మ్యాచులు ఆడిన సిరాజ్‌పై గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ సిరీస్‌లో విరామం లేకుండా అన్ని టెస్టులూ ఆడిన సిరాజ్ మొత్తం 23 వికెట్లు తీసి టాప్ బౌలర్‌గా నిలిచాడు. అందుకే, అతడి ప్రదర్శన పైనే కాకుండా.. ఆట పైనా సిరాజ్ నిబద్ధత అద్భుతమని గవాస్కర్ కొనియాడాడు. పని విషయంలో శారీరకంగా కంటే మానసికంగా బలోపేతంగా ఉండటం చాలా ముఖ్యమని సిరాజ్ నిరూపించాడని గవాస్కర్ వెల్లడించాడు. బౌలర్లే మ్యాచులు గెలిపిస్తారని ఎప్పుడూ చెబుతూ ఉంటారు. వాస్తవంగా వారు కూడా పరుగులు సాధిస్తేనే విజయం వస్తుంది. తొలి మ్యాచ్‌లో పరుగులు చేయకపోవడంతో ఓడిపోయారు. కానీ, బౌలింగ్ తోనూ అద్భుతాలు చేయొచ్చని మరోసారి సిరాజ్ నిరూపించాడు. వర్క్ లోడ్ అనే దానిని పక్కన పెట్టేసేలా సిరాజ్ బౌలింగ్ చేసిన తీరు అద్భుతం. ఇక ఈ పదాన్ని భారత క్రికెట్ డిక్షనరీ నుంచి తొలగించాలి. ఇదే విషయాన్ని ఎప్పట్నుంచో చెబుతున్నా. వరుసగా ఐదు టెస్టు మ్యాచుల్లో 6 ఓవర్లు, 7 ఓవర్లు, 8 ఓవర్ల స్పెల్స్‌ను సిరాజ్ వేశాడు. కెప్టెన్ ఎప్పుడు బంతి ఇచ్చినా కాదనకుండా బౌలింగ్ చేశాడు. అతడి నుంచి దేశం కూడా అదేస్థాయిలో ఆశించింది. వర్క్ లోడ్ విషయంలో తల్గొగితే.. మైదానంలోకి అత్యుత్తమ ప్లేయర్లను దించలేం. అలాంటి పరిస్థితులు వస్తే ఒకటే మాట చెప్పాలి. నువ్వు దేశం కోసం ఆడుతున్నావు. అలాంటప్పుడు కండరాల నొప్పులు, బాధలను మరిచిపోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు ఎదురైన గాయాల గురించి ఆందోళన చెందొద్దు. రిషభ్ పంత్‌నే చూడండి. పాదానికి ఫ్రాక్చర్ అయినా సరే బ్యాటింగ్‌కు వచ్చాడు. మీ నుంచి కూడా జట్టు ఇదే ఆశిస్తుంది. చిన్నచిన్న గాయాలకే పక్కన కూర్చోవాలని అనుకోవద్దు. మీరు 140 కోట్ల భారతీయుల అంచనాలను మోస్తున్నారని గుర్తు పెట్టుకోవాలి. అదొక గౌరవంగా భావించాలి. సిరాజ్‌ను చూడండి వరుసగా ఐదు టెస్టులు ఆడాడు. నాన్ స్టాప్ బౌలింగ్ చేశాడని గవాస్కర్ వ్యాఖ్యానించాడు.

# ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డుకు సిరాజ్ అర్హుడు: మెక్‌కల్లం



భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య ముగిసిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డ్ మహ్మద్ సిరాజ్‌కు ఇస్తే బాగుండేదని గ్లాండ్ ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ అభిప్రాయపడ్డాడు. చివరికి గిల్ తో పాటు బ్రూక్‌కు సంయుక్తంగా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. అయితే, సిరాజ్‌కు ఇస్తే బాగుండేదని మెక్‌కల్లమ్ భావించినట్లు భారత మాజీ క్రికెటర్ దినేష్ కార్తిక్ వెల్లడించాడు. మ్యాచ్ ఐదో రోజుకు వెళ్లగా సిరాజ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో భారత్‌ను గెలిపించాడు. సిరాజ్ బౌలింగ్‌ను ఆస్వాదించినట్లు మెక్‌కల్లం చెప్పాడు. బంతిని బ్యాట్ డామినేట్ చేసిన ఐదు టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అద్భుతం చేశాడు. బుమ్రా గైర్హాజరీలో భారత పేస్ ఎటాక్‌ను ముందుండి నడిపించాడు. అందుకే, సిరాజ్‌కే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఇస్తే బాగుండేదన్న అభిప్రాయం మెక్‌కల్లంకు వచ్చి ఉంటుందని డీకే వెల్లడించా డు. అయితే, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా సిరాజ్‌కు అవార్డు దక్కింది.

**ఇంగ్లాండ్ ప్లేయర్లు 'మిస్టర్ యాంగ్రీ'గా పిలుస్తారు: నాసిర్**

సిరాజ్ ఎప్పుడూ ఫైర్‌లోనే ఉంటాడు.. అందుకే ఇంగ్లాండ్ ఆటగాళ్లు అతడిని 'మిస్టర్ యాంగ్రీ'గా పిలుస్తారని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాసిర్ హుస్సేన్ తెలిపాడు. సిరాజ్ మైదానంలో బాగా ఎంటర్‌టైన్ చేస్తాడు. ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకే ప్రయత్నిస్తాడు.

ఆటపై అభిరుచి, మనసంతా ఇక్కడే ఉంచే స్వభావం, అద్భుతమైన నైపుణ్యం కలిగిన ప్లేయర్. జోరూట్ వంటి బ్యాటర్‌ను ఎల్బీగా ఔట్ చేయడం చాలా కష్టం. కానీ, సిరాజ్ మాత్రం సులువుగా బుట్టలో వేశాడు. కొత్త బంతిని వద్దని పాత బంతితోనే నాణ్యమైన పేస్ రాబట్టాడని హుస్సేన్ అన్నాడు.

**ఇకనైనా గుర్తిస్తే బాగుంటుంది: అశ్విన్**

సిరాజ్ ప్రతిభను గుర్తించడంలో మనం విఫలమయ్యాం.. ఇప్పటికే ఎంతో ఆలస్యమైంది.. అతడని గుర్తించేందుకు ఇదే సరైన సమయంగా భావిస్తున్నానని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు.

ఐదో టెస్ట్ అనంతరం అతడి సంబరాలు చూస్తుంటే ఇది ట్రైలర్ కాదు.. అసలైన సినిమా. నన్ను కూడా మ్యాచ్ విన్నర్‌గా పరిగణించండి అన్నట్లుగా ఉంది. అతడొక ఛాంపియన్ బౌలర్ అని మనకు గుర్తుచేసినట్లుగా ఉంది. ఆటపై నిబద్ధత, టెక్నిక్, అద్భుతమైన బౌలింగ్ యాక్షన్‌తో వరుసగా ఐదు టెస్టులూ ఆడాడు. అయితే, అతడి వయసూ పెరుగుతోంది.

తప్పకుండా విశ్రాంతి ఇవ్వాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌పై ఉంది. ఇప్పుడు సిరాజ్ మీ నంబర్ 1 బౌలర్ కావచ్చు. వరుసగా టెస్టులు ఆడితే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదు. ఆకాశ్ దీప్, ప్రసిద్ధ కృష్ణ, అర్షదీప్.. ఇలా కుర్రాళ్లకు అవకాశాలు ఇస్తూ వెళ్లాలి. సిరాజ్ అనుభవంతో వారిని జోడించాలని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

# అప్పుడూ 20 వికెట్లు తీశా



ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టాప్ వికెట్ టేకర్ మహ్మద్ సిరాజ్.. కీలకమైన చివరి టెస్టులో ఐదు వికెట్ల ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎదురైన ఓ ప్రశ్నకు సిరాజ్ సూపర్ కౌంటర్‌గా సమాధానం ఇచ్చాడు. గతంలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో ఓ మాదిరి ప్రదర్శన చేసిన మీరు.. ఇప్పుడు ఇంత బాగా రాణించడానికి ఏం చేశారని సదరు రిపోర్టర్ అడిగాడు. అతడికి సిరాజ్ వెంటనే కౌంటర్ ఇచ్చాడు. అప్పుడూ నేను నేనూ 20 వికెట్లు తీశా. వరుసగా రెండో సిరీస్ లోనూ 20 పైచిలుకు వికెట్లు తీయగలిగా. అందుకోసం ప్రత్యేకంగా ఏమీ చేయలేదు. ఎప్పుడూ కష్టపడినట్లే శ్రమించా. కొన్నిసార్లు పరుగులు పోతుంటాయి. అయితే, ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటానని బదులిచ్చాడు.

**అద్భుతమైన విజయం: కోహ్లి**



చివరి టెస్ట్‌లో సంచలన విజయం సాధించి ఇంగ్లాండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను సమం చేసిన టీమిండియాపై కింగ్ విరాట్ కోహ్లి ప్రశంసలు కురిపించాడు. భారత జట్టు అద్భుత విజయం సాధించింది. ఇంగ్లాండ్ బ్యాటర్లపై మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిరాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. జట్టు కోసం శాయశక్తులా శ్రమిస్తాడు. అతడి ప్రదర్శనపై చాలా సంతోషంగా ఉందని అని ఎక్స్‌లో కోహ్లి పోస్టు పెట్టాడు. దానికి సిరాజ్ స్పందిస్తూ "నాపై నమ్మకం ఉంచిన కోహ్లికి ధన్యవాదాలు' అంటూ సమాధానం ఇచ్చాడు. సచిన్, గంగూలీ, లక్ష్మణ్, గంభీర్ కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపించారు.

**అద్భుతం: సచిన్**



టెస్టు క్రికెట్‌లో అసలైన మజా చూపించారని దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అన్నాడు. ఈ సిరీస్ మొత్తం ఒక అద్భుతం. సిరీస్ 2-2తో ముగిసింది. కానీ ఆటగాళ్ల ప్రదర్శనకు మాత్రం 10/10 మార్కులు ఇవ్వాలి. భారత్ సూపర్‌మ్యాన్లకు అభినందనలు. సూపర్ విక్టరీ అని సచిన్ పోస్ట్ చేశాడు.

**సూపర్: గంగూలీ**



టీమ్ ఇండియా ప్రదర్శన సూపర్ అని మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ అన్నాడు. అత్యుత్తమ క్రికెట్ అంటే టెస్టు ఫార్మాట్ అని మరోసారి నిరూపితమైంది. కోచింగ్ బృందానికి శుభాకాంక్షలు. శుభ్‌మన్ గిల్ నాయకత్వం బాగుంది. జట్టును ఎప్పుడూ తల్గొగ్గకుండా చేయడంలో సిరాజ్ ముందుంటాడు. ప్రసిద్ధ, ఆకాశ్ దీప్, యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా, సుందర్, పంత్, కేఎల్.. ఇలా ఎవరూ తక్కువ కాదు. అత్యంత నిలకడైన ఆటతీరు ప్రదర్శించిన యంగ్ టీమ్కు అభినందనలు అని గంగూలీ పోస్ట్ చేశాడు.

**ఎవరికీ తలొంచం: గంభీర్**



ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తలొంచబోమని భారత జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీర్ స్పష్టం చేశాడు. కొన్ని మ్యాచుల్లో గెలుస్తుంటాం. కొన్నింట్లో ఓడిపోతాం. కానీ, ఎప్పుడూ పోరాటం ఆపం. ఎవరికీ తలొంచబోమని గంభీర్ అన్నాడు.

**మరువలేని విజయం: లక్ష్మణ్**



ఐదో టెస్ట్‌లో భారత్ సాధించిన విజయం మరువరానిదని మాజీ క్రికెటర్, ఎన్‌సీఏ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ అన్నాడు. ఎక్కడా వెనుకంజ వేయకుండా పోరాడి సిరీస్ సమం చేశారు. అద్భుతమైన సిరీస్, భారత్ ఆధిపత్యం ప్రదర్శించిన తీరు మరిచిపోలేనిది. ఇలాగే మున్ముందు మరిన్ని విజయాలు నమోదు చేయాలని లక్ష్మణ్ ఆకాంక్షించాడు.

## నేడు తాండవం ఫస్ట్ సాంగ్?



నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టు 'అఖండ 2 తాండవం'.భారీ అంచనాలతో తెరకెక్కుతున్న సినిమా పాన్ ఇండియా లెవెల్లో అదరగొడుతుందని అభిమానులు భావిస్తున్నారు. కానీ రిలీజ్ వస్తున్నా..అప్డేట్స్ లేక ఫ్యాన్స్ క్లారిటీ కోసం ఎదురు చూస్తున్నారు. అలాంటి టైంలో అఖండ-2 ఫస్ట్ సింగిల్‌పై లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది. అఖండ-2 ఫస్ట్ సాంగ్ ఆగస్ట్ 6న వచ్చే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది.ఇక ఆ తర్వాత వరుసగా అప్డేట్స్ ఉంటాయట.మరి దీనిపై అధికారిక క్లారిటీరావాల్సి ఉంది. ఈ సినిమాకి థమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరించగా..14 రీల్స్ సంస్థ నిర్మిస్తోంది.



## నటుడిగా ఏంచేయడానికైనా రెడ్డీ

### -'ఎస్క్వైర్ ఇండియా' కవర్‌పై ఎన్టీఆర్

నటుడిగా ఏం చేయడానికైనా సిద్ధమేనంటున్నాడు హీరో ఎన్టీఆర్. హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ నటించిన 'వార్2' ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతుంది. ఈ క్రమంలో ఎన్టీఆర్ క్రేజీ రికార్డును సొంతం చేసుకున్నారు. ప్రముఖ మ్యాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' తాజా ఎడిషన్ కవర్ పేజీపై ఎన్టీఆర్ ఫొటోను ముద్రించింది. ప్రస్తుతం ఈ మ్యాగజైన్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటో షూట్‌ను దుబాయిలో నిర్వహించారు. ఈ క్రమంలో 'ఎస్క్వైర్ మ్యాగజైన్‌తో ఎన్టీఆర్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"నా జీవితంలో ఏదెలా జరగాలో నేనెప్పుడూ ప్లాన్ చేసుకోలేదు. 'కుంగ్ ఫూ పాండా'లో ఒక కొటేషన్ నాకు చాలా ఇష్టం. 'నిన్నటి రోజు చరిత్ర.. రేపటి రోజు తెలియని మర్మం.. కానీ, ఈ రోజు మన చేతిలో ఉన్న గొప్ప బహుమతి'. నా దృష్టి ఎప్పుడూ వర్తమానంపైనే పెడతాను. ఒక నటుడిగా నేనేది చేయడానికైనా సిద్ధమే. నా కుటుంబంలో సినీ వారసత్వం ఏమవుతుందో ఇప్పటికిప్పుడు నాకు తెలియదు. అందుకోసం నేనేమీ ప్లాన్ చేయలేదు. ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే కథలను చెప్పడం ద్వారా ప్రేక్షకులకు దగ్గర కావాలనుకున్నా. కానీ, అన్నింటికంటే ముఖ్యమైనది ఏంటంటే, భావోద్వేగాలు కలగలిసిన నిజాయతీపరుడిగా అందరూ నన్ను గుర్తు పెట్టుకోవాలనుకుంటున్నా"- ఎన్టీఆర్ 'వార్2'కు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. కియారా అడ్వాణీ కీలక పాత్ర పోషించింది.. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ మూవీ రానుంది.

## త్వరలోనే 'ఖైదీ 2'



"ఎల్సీయూ' (లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్)లో భాగంగా 'ఖైదీ 2'లో 'విక్రమ్','లియో'లోని పాత్రలను చూపించనున్నట్టు దర్శకుడు లోకేష్ కనగరాజ్ వెల్లడించారు. ప్రస్తుతానికి 35పేజీల కథ రాశానని,'కూలీ' విడుదలయ్యాక 'ఖైదీ-2' ప్రారంభిస్తానని అన్నారు. "ఏజెంట్ టీనా (విక్రమ్ మూవీలోని రోల్)తో ప్రత్యేకంగా ఓ వెబ్‌సిరీస్ ప్లాన్ చేస్తున్నా. కానీ, వేరే దర్శకుడు ఆ సిరీస్‌ని తెరకెక్కిస్తారు"అని కనగరాజ్ వెల్లడించారు. రజనీకాంత్ హీరోగా ఆయన తెరకెక్కించిన 'కూలీ' ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న కనగరాజ్ ఆసక్తికర విశేషాలు వెల్లడించారు. "కూలీ ఇంటర్వెల్ సీన్‌కు ప్రేక్షకుల స్పందనకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రజనీ కాంత్ సర్‌ను తొలిసారి డైరెక్ట్ చేస్తున్నా కాబట్టి ఇంటర్వెల్ బ్యాంగ్ స్పెషల్‌గా ఉండాలని నిర్ణయించుకున్నా. అందుకే దాని ప్లానింగ్ దాదాపు రెండేళ్ల పాటు సాగింది. ఈ సినిమాలో శ్రుతి హాసన్ నటనను ఓ సందర్భంలో రజనీ కాంత్ సర్‌కు చూపించా. ఆ సమయంలో ఏం మాట్లాడలేదుగానీ.. మరుసటి రోజు స్వీట్లు ఆర్డర్ చేసి మరీ శ్రుతికి ఇచ్చారు. సౌబిన్ షాహిర్ పెర్ఫార్మెన్స్‌నూ ఆయన మెచ్చుకున్నారు. ఎన్నో జ్ఞాపకాలు అందించిన ఈ సినిమా షూటింగ్ పూర్తయిన రోజు బాధ పడ్డా"న్నారు.

## ఇలాంటి పాత్రలే చేయాలనివుంది



సత్యరాజ్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. మోహన్ శ్రీవత్స దర్శకుడు. భీముడి మనవడు, ఘటోత్కచుడి కుమారుడైన బార్బరికుడి కథతో రూపొందిన చిత్రం ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.వశిష్ఠ ఎన్ సింహ,సాంచిరాయ్, సత్యం రాజేశ్, ఉదయభాను కీలక పాత్రల్లో నటించారు. సినిమా గురించి సత్యరాజ్ మాట్లాడుతూ.. "అందరివీ నటనకు ప్రాధాన్యమున్న పాత్రలే.ఇండస్ట్రీలోని వారంతా ఇలాంటి పాత్రలే చేయాలని కోరుకుంటారు. నా వయసు 70 ఏళ్లు. ఇప్పటి వరకూ 75 సినిమాల్లో విలన్‌గా నటించాను. అమితాబ్ చేసిన చీనీ కమ్, పింక్‌లాంటి సినిమాల్లో నటించడం నాకుఇష్టం. హీరో,హీరోయిన్లకు తండ్రిగా చేసే పాత్రలంటే నాకు నచ్చడం లేదు. "త్రిబాణధారి బార్బరిక్‌లో చేసిన పాత్రలే ఎక్కువగా రావాలని కోరుకుంటున్నా" అని సత్యరాజ్ అన్నారు."మా అమ్మ నన్ను నటిని చేయాలని చాలా తాపత్రయ పడింది. అప్పుడప్పుడు స్క్రీన్‌పై మెరిసినప్పటికీ ఓ నటిగా నాకు ఈ సినిమా సంతృప్తినిచ్చింది. నిడివి తక్కువ ఉన్నా నటనకు ఆస్కారం ఉన్న పాత్ర. పద్మక్కగా మీ ముందుకు రానున్నాను. ఛాలెంజింగ్‌గా అనిపించిన పాత్ర. ఇలాంటి సినిమాకు స్క్రీన్‌ప్లే చాలా కష్టం. దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు. ఇంతగొప్ప చిత్రంలో నేను భాగమైనందుకు ఆనందంగా ఉంది. సత్యరాజ్‌ను చూసి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా" అని ఉదయభాను తెలిపారు.

## ఒక్కో ఏడాది ఒక్కో మైలురాయి

తమిళ స్టార్ అజిత్ కుమార్‌కి కోట్లమంది అభిమానులున్నారు. కాగా అజిత్ ఇండస్ట్రీకి వచ్చి 33ఏళ్లు అయిన సందర్భంగా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన జర్నీ సులభంగా సాగలేదని ఎన్నోఇబ్బందులు ఎదురైనట్టు అజిత్ ఆ పోస్ట్‌లో పేర్కొనడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అజిత్ ఇంకా తన పోస్ట్‌లో ఏం చెప్పాడంటే.. 'సినిమా అనే కష్టమైన ఇండస్ట్రీలో నేను 33ఏళ్లు పూర్తిచేసుకున్నాను. గడిచిన ప్రతి సంవత్సరం కూడా నాకో మైలురాయితో సమానం. అందుకే,మరిన్ని మైలురాళ్ల కోసం ఎదురు చూస్తున్నాను' అని అజిత్ తెలిపాడు. 'మీరంతా చూపించే ప్రేమకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో కూడా అర్థం కావడంలేదు. ఇన్నేళ్ల నా ప్రయాణం ఎప్పుడూ సులభంగా సాగలేదు. నేను సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రాలేదు. బయటి వ్యక్తిగా వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. జీవితంలో ఎన్నో మానసిక ఒత్తిడిలు, ఎదురు దెబ్బలు, వైఫల్యాలు నిరంతరం పరీక్షించాయి. కానీ, నేను ఎప్పుడూ ఆగిపోలేదు. పట్టుదలే నేను నమ్ముకున్న మార్గం అదే నా బలం' అని అజిత్ చెప్పుకొచ్చాడు.



## ఇంపాక్ట్‌పైనే నా దృష్టి



వైవిధ్యమైన కథా చిత్రాలలో నటిస్తూనే.. ప్రత్యేక పాటలతోనూ ఆకట్టుకుంటోంది తమ న్నా. కాగా ఇటీవలే 'ఆజ్ కి రాత్..'అంటూ 'స్త్రీ 2'లో కూడా తమన్నా ఆడిపాడిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా.. ఈ పాట గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంటూ ఇంట్రెస్టింగ్ కామెం ట్స్ చేసింది.ఇంతకీ, తమన్నా ఏం మాట్లాడింది అంటే.. 'నేను ఒక ప్రాజెక్టుకు సంతకం చేసేటప్పుడు..దాని ద్వారా నాకు వచ్చే డబ్బు గురించి ఆలోచించను. నేను చేస్తున్న పని ప్రేక్షకులపై ప్రభావం చూపిస్తుందా? లేదా? అనేదే దృష్టిలో పెట్టుకుంటా' అంటూ తమన్నా చెప్పుకొచ్చింది.

తమన్నా ఇంకా మాట్లాడుతూ..'పాట,నటన, సినిమా.. ఇలా ఏదోక విధంగా నేను చేస్తున్న పని ప్రేక్షకుల జీవితాల్ని తాకడం ముఖ్యం. ఇటీ వల చాలామంది తల్లులు నాకు ఫోన్ చేసి 'ఆజ్ కి రాత్' పాట పెడితేనే తమ పిల్లలు ఆహారం తింటున్నారని చెప్పారు. ఇందులో ఆందోళన పడాల్సిన అవసరం ఏం లేదు. ఎందుకంటే పిల్లలకు సాహిత్యం అర్థం కాదు. కానీ వాళ్లు సంగీతంవింటూ ఎంజాయ్‌చేస్తూ అన్నం తింటు న్నారు' అంటూ తమన్నా తెలిపింది. మొత్తానికి తమన్నా స్పెషల్ సాంగ్స్‌కి అంత ఇంపాక్ట్ ఉందన్న మాట.